THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 118 | హైదరాబాదు సోమవారం 9-5-1966 | 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి — 27.00
ఆరు నెలలకు — 14.00
మూడు నెలలకు — 7.00
ఒకనాటి — 1 పైసలు
ఆదివారం సంచిక — 13 పైసలు
మూడు నెలలకు కట్టినవారు తమకోటాయను.

## స్వతంత్ర, జనసంఘ్‌ల ఎన్నికల పొత్తు

న్యూఢిల్లీ, మే 8

దేశ వ్యాప్త ప్రాతిపదికపై జనసంఘం, స్వతంత్ర పార్టీలు ఎన్నికల పొత్తును గూర్చి ఒక అభిప్రాయానికి వచ్చాయని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ కలయిక మేలుకే అన్నట్లు ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో వారికి శుభసూచనలు కనిపించాయని ఆ వర్గాలు తెలుపుతున్నవి. (యు-పి-యస్)

# అభ్యర్థుల ఎంపిక కుశలం, బుద్ధిబలం ప్రధానార్హతలుకావాలి

## మాస్కో నాయకులతో చివరి దాకా పోరాడుతారట

### షాంగై సభలో చైనాకమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి తెంగ్‌పింగ్ దూకుడుప్రసంగం

పీకింగ్, మే 8

సోవియట్ రివిజనిస్టులతో చైనాకమ్యూనిస్టుపార్టీ ఇక ఏమాత్రం సర్దుబాటుచేసుకోజాలదని, మాస్కో నాయకులతో చివరిదాకా పోరాడగలమని చైనీస్ పార్టీ కార్యదర్శి నేడు ప్రకటించాడు.

నిన్నటి "పీపుల్స్ డయిలీ" దిన పత్రికలోని అరు పుటలలో సగభాగం చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి తెంగ్ సియో పింగ్ ప్రసంగానికి కేటాయించారు. ప్రస్తుతరష్యన్ నాయకులను దుయ్యబట్టడానికే పింగ్ తన ఉపన్యాసాన్ని మాటుగా దట్టించాడు.

ప్రస్తుతం పీకింగ్‌ను సందర్శిస్తున్న అల్బేనియా ప్రధాని గోంజాలెజ్ షాంగైలో నిన్న విశాల బహిరంగసభ ఏర్పాటుచేశారు. తెంగ్‌పింగ్ అనంతరం ప్రసంగిస్తూ రష్యానాయకులతో తాము తీవ్రమైన పరిస్థితులలో కూడా సహకరించగలమని, అవసరమైనప్పుడు గడ్డి పోరాటం సహాయం కూడా చేయగలమని తెప్పాడు.

1964 లో క్రుశ్చేవ్ పతనం తరువాత కూడా రష్యన్ నాయకులతో ఇప్పుడు చైనా సహకరించదని ఇంత మొండిగా చెప్పడం ఇదే ప్రథమసారాయ మని పరిశీలకులు ఈ ప్రకటనపై వ్యాఖ్యానిస్తున్నారు.

మాస్కోలో జరిగిన 23 వ పార్టీ కాంగ్రెసు సమావేశానికి హాజరుకానని రెండు నెలల క్రితం మాస్కో ఆహ్వానాన్ని పీకింగ్ తిరస్కరించింది.

కాని రష్యా-చైనాలు 30 యేళ్ళ దాకా కలిసి సామ్రాజ్యవాదుల్ని ఎదుర్కొన గలవని 1950 లో చేసుకున్న సంధిపత్రానికి ఇప్పుడు చైనా మరకలు విధిస్తున్నది. రష్యా మొదలు అమెరికన్‌లను దృఢంగా ఎదుర్కొంటే తప్ప చైనా తొడ్డదడట.

అమెరికా సామ్రాజ్యవాదులకు విరుద్ధంగా కమ్యూనిస్టుల ఐక్య సంఘటన అని మాస్కో ప్రవచించిన సూత్రం నుండి రష్యాను ఇప్పుడు తెంగ్ పింగ్ మినహాయించి, రష్యా అమెరికాకు సేవచేస్తున్నదని దుయ్యబట్టాడు.

### ఆఫ్రికా దేశాల్లో చైనా రేడియో కేంద్రాలు

న్యూఢిల్లీ, మే 8

ఆఫ్రికా అగ్నేయాసియా దేశాల వారి మనస్సుల్ని తమ కోటాకి చెయినా చేస్తున్న ఎత్తుగడలు, పన్నుతున్న కుట్రలు, సాగిస్తున్న కుతంత్రాలు జగత్ప్రసిద్ధమే.

ప్రస్తుతం చెయినా ఆఫ్రికా దేశాలలో సరికొత్త విషప్రచారం ప్రారంభించింది- అయితే అది విషప్రచారగా కన్పించదు. దాంట్లో దాని స్వార్థము వున్నట్లు తోచదు-

ఇదివరలో ఆఫ్రికా దేశాల కోసం చెయినా నిర్దేశించిన వార్తా ప్రసారాలు చెయివాలోని రేడియోస్టేషన్‌ల నుంచే ప్రసారమవుతుండేవి. ఇప్పుడు చెయినా కొత్తఎత్తు వేసింది- ఒకే దెబ్బకు రెండుపిట్టల్ని సామెతగా, ఆయాదేశాల సహాయ పథకాలకింద, అభివృద్ధిని ప్రచారాల పేరుతో తనే రేడియో స్టేషన్‌లు నెలకొల్పటానికి పూనుకుంది.

ఈ కార్యక్రమాన్ని అనుసరించి కాంగో (బ్రెజవిల్లి)లో చెయినీస్ రేడియో కేంద్రం మొదటి విన్నించబడుతున్నది- ఇందుకుగాను ఉభయ పక్షాలు అవసరమైనంతలో ఒక ఒడంబడిక పైనంతకాలుచేశాయి గూడా

విదేశాలకు ప్రసారం చేసేనిమిత్తం టాంజానియాలో శక్తిమంత మయిన షార్ట్‌వేవ్ ట్రాన్సుమిటర్ నిర్మాణానికి నాలుగునెలల క్రితం శంకుస్థాపన జరిగిందని, ఈ సంవత్సరాంతములోగా ఈ కేంద్ర నిర్మాణం పూర్తవుతుందని రూఢిగా తెలుస్తున్నది.

గత డిసెంబర్‌లో దార్-ఇస్-సలాముకు సమీపములో ఉన్న కిడూచీలో చెయినీస్ నిర్మించిన మీడియమ్‌వేవ్ ట్రాన్సుమిటర్ తన కార్యకలాపాల్ని ప్రారంభించిందని, ఈ విధముగా చెయినా అయాదేశాలకు సహాయము చేస్తున్నట్లే చేస్తూ, ఆ సహాయ పథకాలను తన ప్రచారానికి ఉపయోగించు కుంటున్నదని, ఇండోనీషియా లాగే ఈ ఆఫ్రికా దేశాలూ త్వరలోనే చెయినా నగ్న స్వరూపాన్ని అర్థం చేసుకోగలవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

(యు- పి- యస్,)

## అర్జునకన్న త్యాగమే జీవితానికి విలువ ప్రసాదిస్తుంది

### గోపాలకృష్ణ గోఖలేకు జోహార్లర్పిస్తూ రాష్ట్రపతి ప్రబోధం

న్యూఢిల్లీ, మే 8

"బుద్ధికుశలతకు చెందిన సామర్థ్యగుణమే కాకుండా నైతిక బాధ్యతాయుత ప్రవర్తనకూడా ప్రజాసేవారంగంలోని వారికి అవసరమని గోపాలకృష్ణగోఖలే వక్కాణించేవారు. ప్రభుత్వసంస్థలకు శాసనసభలకు అభ్యర్థుల్ని ఎంపిక చేసేప్పుడు ఈ మాటలు జ్ఞాపకం ఉంచుకోవాలి" అని రాష్ట్రపతి డా. రాధాకృష్ణ గోఖలే శతవార్షిక జయంత్యుత్సవ సందర్భంగా ఈ రాత్రి ఢిల్లీ రేడియో కేంద్రం నుండి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ఈ రోజులలో అభ్యర్థుల ఎంపికపట్ల సామర్థ్యమూ శీలమూ ప్రధాన పాత్రి వహించకుండా కులం మతం, వర్గం ముఖ్యమవుతున్నందుకు రాష్ట్రపతి డా. రాధాకృష్ణ తన విచారం వ్యక్తపరిచారు

దేశములో ఏర్పడిన అవ్యవస్థకు ఇది ఒక హేతువుగా భావించదగునని రాష్ట్రపతి అన్నారు-

గోపాలకృష్ణ గోఖలే స్వయంగా అన్నింటినీ విసర్జించి తన శక్తి సామర్థ్యాలను యావత్తూ దేశసేవకు అంకితము చేసిన మహాపురుషుడని డా. రాధాకృష్ణ జోహార్లర్పించారు- గొప్పదనం ఆర్జించిన సంపత్తిని బట్టి ఉండదు, చేసిన త్యాగాన్ని బట్టి ఉంటుందని రాష్ట్రపతి నిర్వచించారు-పార్లమెంటరంగములో పర్యటించిన వారు తమ జీవితములో తాము చేసినకృషికి అనుబంధ ఫలితాలు చేకిరి అందుతాయని ఆశపెట్టుకోరాదుఅని ఆయనఅన్నారు

గోపాలకృష్ణగోఖలే 49వ యేటనే మరణించినా దేశంపై ఆయన ప్రభావము ఎంతగానో ఉంది. మన దేశ ఉన్నత సంప్రదాయాలకు అనుగుణముగా గోఖలే ప్రజా సేవారంగంలో త్యాగశీలానికి అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చారు. "సర్వంవస్తు భయాన్వితం భువిదృష్టం వైరాగ్య మేవాభయం" సజీవవాణికి త్యాగమేసచ్ఛీలంఅని డా. రాధాకృష్ణ తమప్రసంగంలో పేర్కొన్నారు.

డా. రాధాకృష్ణ స్వర్గీయ గోపాలకృష్ణగోఖలే ఆదర్శ జీవితాన్ని గుణగణాల్ని ఉగ్గడించడమేకాక తన ప్రసంగం లో గోఖలే జీవిత విశేషాలను కూడా ఉదాహరించారు.

## ఆకాశవాణి పది కేంద్రాల నుండి వ్యవసాయ ప్రసారాలు

న్యూఢిల్లీ, మే 8

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఆకాశవాణి దేశంలోని పది కేంద్రాల నుండి ప్రత్యేకయూనిట్ల ద్వారా వ్యవసాయానికి సంబంధించిన ప్రసారాలు చేయగలదు

1967-68లో మరో ఆరు యూనిట్లను నెలకొల్పాలని కూడ ఆకాశవాణి నిర్ణయించింది.

బారాణసి, జలంధర్, సుబల్‌పూర్, రాయపూర్, విజయవాడ, తిరుచి, ప్రిమార్, పూనా, పాట్నా, ఢిల్లీ కేంద్రాలలో పైనది అదనపు వ్యవసాయ ప్రసారాల యూనిట్లను నెలకొల్పుతారు.

దేశంలో అధికోత్పత్తిని ప్రోత్సహించేనిమిత్తం ఈప్రత్యేక ప్రసారాలు తోడ్పడగలవని భావిస్తున్నారు.

## ఐన్తర్‌లో ఆదివాసుల సమావేశం

నాగపూర్, మే 8

ఐన్తర్ దుర్ఘటన తరువాత థాంబాంచా, నాగపూర్, వార్ధా, విదర్భ జిల్లాలకు చెందిన ఆదివాసులు ఒకరి తరువాత ఒకరు సేవసదస్సులు నిర్వహిస్తున్నారు. నిరందరూ జగదల్‌పూర్‌లో జరిగిన పోలీసుకాల్పుల్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. పై వివిధ జిల్లాలకు చెందిన ఆదివాసులు ఏప్రిల్ 8 వ తేదీన నాగపూర్‌లో సమావేశమై తమ కదుపరి కార్యక్రమాన్నే నిర్ణయించుకున్నారు. ఆదివాసులలో కలిగిన చైతన్యం, మహారాష్ట్రలోని రాజకీయ వర్గాలలో సంచలనాన్ని కలిగించింది. కొన్ని ప్రతిపక్షాలు పరిస్థితుల్ని స్పష్టంగా గమనిస్తూ అవకాశాల్ని చేజిక్కించుకోటానికి ప్రయత్నిస్తున్నాయి రాలోవు సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వేలాది ఆదివాసుల ఓట్లను తమ స్వప్రయోజనానికి వినియోగించుకోటానికి తురుకగొడుతున్నట్లు తెలుస్తున్నది.

(యు-పి-ఎస్-)

## విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పరచండి

### కేంద్రానికి పూర్వ వాగ్దానాలు గుర్తుకు తెస్తూ నగర బహిరంగసభ తీర్మానం

హైదరాబాద్, మే 8

బిడో ఉక్కు కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తూ ఈరోజ ఇక్కడ జరిగిన బహిరంగ సమ్మేళనపు బహిరంగ సభలో తీర్మానించ బడింది.

రాష్ట్రశాసన సభలోని సీపీఐ పక్షనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. రాష్ట్ర జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మీనారాయణ, రిపబ్లికన్ పార్టీ ముఖ్యులు శ్రీమతి కె. ఈశ్వరీబాయి మున్నగువారు ప్రసంగించారు

ఆంగ్లో అమెరికన్ నిపుణులబృందం సిఫారసులమేరకు విశాఖపట్నములోనే బిడో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని బహిరంగ సభలో తీర్మానించారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వ ఉక్కు వ్యవహారాల శాఖమంత్రి 1963 లో 1964 లో 1965 లో విశాఖపట్నమందే ఉక్కు కర్మాగార స్థాపనకు వాగ్దానాలు చేశారని 1.5 మిలియన్ టన్నుల ఉత్పాదక శక్తి ఆ కర్మాగారానికి ఉంటుందన్నారని పాలకీయంగాగల పారిశ్రామిక ప్రగతి వల్కాంపాలు దీనితో కొంత తగ్గగల దని తీర్మానంలో ప్రస్తావించబడింది.

ఈ ఉక్కు కర్మాగారం విషయమై ఆంధ్రులకు అశాభావం రెట్టింపేట్లు స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి హైదరాబాద్ లోను విశాఖపట్నంలోను వాగ్దానాలిచ్చిఉన్నట్లు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చెప్పారు.

ఇటువంటి సమావేశాలు బహిరంగ సభలూ జిల్లా, తాలూకా స్థాయిలలో జరుపాల్సిందిగా ఈ బహిరంగ సభలో కోరబడింది.

## కామరాజ్ ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ, మే 8

మైసూరు, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాలలో 18 దినాల పర్యటన ముగించుకొని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ్ నేడు ఢిల్లీ చేరారు

పాలంచి మార్గాలయంలో యన్నభ కలిసినవారిలో పంజాబ్ కాంగ్రెసు నాయకులున్నారు.

## సికింద్రాబాద్ మహిళాసంఘం చౌక ధరల దుకాణం

### మొహిదీనవాజ్‌జంగ్ ప్రశంస

సికింద్రాబాద్, మే 8

సికింద్రాబాదు మహిళా సంఘం నిర్వహిస్తున్న కొనుగోలుదార్ల సహకారసంఘం యాజమాన్యమున నడుస్తున్న చౌకధరల దుకాణాన్ని గురించి నేడు తీరాక్లబ్‌లో సర్వసభ్య సమావేశము జరిగినది. శ్రీమతి ఎస్. వి. మైనాయి అధ్యక్షత వహించారు. శ్రీమతిరుక్మిణి రాజేశం నివేదిక సమర్పించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన పర్యటక మంత్రి మొహిదీనవాజ్‌జంగ్ ఇమాద్దూర్ ఉపన్యసిస్తూ ఇంతవరకు అతిసమర్థవంతముగా నిర్వహించుచున్న కార్యక్రమాలను శ్రీమతి రుక్మిణిరాజేశం ఇకముందుకూడా ఈ విధంగానే నిర్వహించవలసినదని కోరారు. కార్యనిర్వాహక సభ్యులందరు అమెకు తోడ్పడవలసినదనియు సభ్యులందరిలో మహిళలే యెక్కువగా మన్నారనీ కొంతమంది మగవారినిగూడా సహాయార్థము చేర్చుకోవలయు నని ప్రస్తావించారు, వారు కూడా శక్తికొలది సహాయం చేస్తానని ప్రభుత్వము నుండి గూడా కొంత సహాయము కోరి కావలసిన సదుపాయములన్నీ అనతి కాలములో సమకూర్చుతానని మొహిదీనవాజ్‌జంగ్ హామీ ఇచ్చారు. మహిళలు నడుపుతున్న చౌకధరల దుకాణాన్ని కూడా ఆయన సందర్శించి అభినందించారు.

పిమ్మట కార్యనిర్వాహక వర్గము నకు జరిగిన ఎన్నికలలో ఈక్రింది వారు ఎన్నికైరి.

గౌరవ అధ్యక్షులు: శ్రీమతి యస్ వి. మైనాయి, ఉపాధ్యక్షులు శ్రీమతి మూలే, గౌరవకార్యదర్శిని, శ్రీమతి రుక్మిణిరాజేశం, సంయుక్త కార్యదర్శిని శ్రీమతి బిలే. కోశాధికారిణి శ్రీమతి కె. కిషోర్‌లాల్ గాంధి.

## రెడ్‌క్రాస్ కృషికి సాంఘికసంస్థలతోడు

### రెడ్‌క్రాస్ దినోత్సవ సందర్భంగా కేంద్రారోగ్య మంత్రిణి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 8

అనావృష్టి పీడిత ప్రదేశాలలో చేపట్టబడిన సహాయకార్యక్రమాలకు అనుభవంగల సాంఘిక కార్యకర్తలు, సమాజ సేవాసంస్థలు రెడ్‌క్రాస్ సంస్థతో చేతులుకలిపి కృషి చేయాలనిందిగా కేంద్రారోగ్య శాఖామంత్రిణి శ్రీమతి సుశీలానయ్యర్ ఈరాత్రి ఢిల్లీ రేడియో కేంద్రంనుండి ప్రసంగిస్తూ కోరారు.

నేడు ప్రపంచ రెడ్‌క్రాస్‌దినోత్సవ సందర్భంగా ఆమె ఈప్రసంగం ప్రాడ్‌కాస్టు చేశారు

శీఘ్రమైన ఆరోగ్య జీవనానికి గురైనవారు రాష్ట్రాలలోనివి దక్షిణాల్లాలు చెప్పరాని ఇడుములు అనుభవిస్తున్నారనీ ఈపరిస్థితివల్ల దేశంలో అనేక ప్రాంతాలందు ఆహారోత్పత్తి, పుష్టికరమైన స్థితి వ్యాపించే ప్రమాదం కూడా ఉందనీ డా॥ సుశీలానయ్యర్ పేర్కొన్నారు. ఆహారం లభించక బాధపడుతున్నవారు లక్షలకు తిండివెచ్చే జాతరక ప్రభుత్వానికే వరి అవసరాలు తీరుకొని గుర్తించిన విషయమైనప్పటికీ మానవసేవకే అంకితమైన సంస్థలు వారికులకు చేయూత నిచ్చే నిమిత్తంగా రెడ్‌క్రాస్ సంస్థకు కూడా హియాళక్తులా కృషి చేయవలసిన బాధ్యత ఉన్నదని ఆమె అన్నారు. ఈవారు కారక చేతంలో చేపట్టబడినంత విస్తృత సహాయకార్యక్రమం మునెన్నడూ చేపట్టినది కాదనికూడా ఆమె పేర్కొన్నారు.

కారక రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షురాలైన డా॥ సుశీలా నయ్యర్ రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా పాలు రకపు అనవసర పుష్టికర పదార్థాలు అందచేయడం, గర్భిణులకు ముసలివారికి రుణగ్రస్తులకు పాలు సప్లయి చేయడం, మల్టి విటమిన్ మాత్రలు, శిశుపోషణాహారం, ఇతర వస్తువులు సమకూర్చడం జరుగుతున్నదన్నారు. ఈ సహాయకార్యక్రమానికి వివిధ దేశాలలోని రెడ్‌క్రాస్ సంస్థలు సహాయపడుతున్నాయి. ఇప్పటివరకూ 18 దేశాల రెడ్‌క్రాస్ సంస్థల నుండి కోటి రూపాయలకు పైగా సహాయం లభించిందని అని డా॥ సుశీలా నయ్యర్ ఉదాహరించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో రెడ్‌క్రాస్ సంస్థవారి శాఖలు ఏర్పాటయ్యాయనీ త్వరలో మిగతాచోట్ల కూడా స్థాపించబడుతాయనీ ఆమె తెలిపారు. రెడ్‌క్రాస్ నిత్య హెచ్‌ని దూరవాణి ఆయంతిగా నేడు రెడ్‌క్రాస్‌దినోత్సవం విశ్వవ్యాప్తంగా జరుగుతున్నట్లామె అన్నారు. ఈనాడు రెడ్‌క్రాస్ సంస్థ 108 దేశాలలో 194 మిలియన్ ప్రజల సభ్యత్వం కలిగి ఉందని ఆమె చెప్పారు.

....

## తక్షణం బంగారం కంట్రోలు ఉత్తర్వు ఉపసంహరణ

### 71 మంది ఎం. పి. ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

బంగారం కంట్రోలు ఉత్తర్వును తక్షణము ఉపసంహరించ వలసిందిగా కేంద్రాన్ని కోరుతూ వివిధపక్షాలకు చెందిన 71 మందిపార్లమెంటుసభ్యులు ఒక సంయుక్త ప్రకటన విడుదలచేశారు

బంగారంలోంగల వ్యాపారమూ నిరోధించబడలేదు, బంగారం ధర తగ్గనూ లేదు కాగా బంగారం కంట్రోలు ఉత్తర్వు లక్ష్యాలుపూర్తిగా విఫలమైనాయని వారు పేర్కొన్నారు. 88 నెలలుగా బంగారం కంట్రోలుఉత్తర్వు ఉన్నప్పటికీ దాచుకున్న బంగారము వెలికి రాలేదు; పైగా 20 లక్షల మంది స్వర్ణకారులకు నిరుపాధికత ఎదురైంది. కాగా ప్రభుత్వం బంగారం విషయములో విధానాన్ని నిర్ధారించుకోడానికి ముందు అఖిలభారతీయస్వర్ణకారసంఘ అభిప్రాయాల్ని తెలుసుకోవాలి అని ఎం. పి. లు కోరారు.

ఈ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినవారిలో ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ప్రొ॥ రంగా, అటల్ బిహారీ వాజపేయీ, ప్రకాశ్ వీర శాస్త్రి, హేమాలాదువా, ఎస్. ఎం. బెనర్జీ, ఎస్. ఎస్. ద్వివేదీ, వాజ్‌పాయ్, సి. ఎస్. అన్నాదొరై, ముల్కా గోవిందరెడ్డి, అప్పిరెడ్డి కుమారస్వామిరెడ్డి ముఖ్యులున్నారు.

## "మహిళ అబలకాదు, ఒక కవికి ప్రధాని ఇందిర మందలింపు

హైదరాబాదు, మే 8

నిన్న ఇక్కడ ఒకబహిరంగసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గ్లాఘిస్తూ ఒకకవి ఒక దీర్ఘపదను చదివాడు. కాని అందులో మహిళలు పురుషులకంటే తక్కువవారని ధ్వనించేటట్లు ఆకవి చమత్కరించాడు,

అప్పుడు ప్రధాని ఇందిర ఆకవిని మందలిస్తూ- స్త్రీలు పురుషులకంటె అల్పహీనులనుకోడం కాలదోషంపట్టినభావమని అభివర్ణించారు. హిందూ పౌరాణికగాథల్లో స్త్రీలు శక్తి స్వరూపిణిఅని "దుర్గా సప్తశతి" గ్రంథం వర్ణించిన అంశాన్ని ఆమె జ్ఞాపకం చేశారు ఈ ఆధునికకాలంలో శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక విజ్ఞానంతప్ప లింగభేదం ప్రభావం కాదని ఆమె స్పష్టీకరించారు.

## అవసరమైతే నాగార్జున సాగర్ వెళతాను

### నిర్మాణం ఆగిపోయిన వార్తపై ముఖ్యమంత్రి ఆందోళన

హైదరాబాదు, మే 8

నిమెంటు సప్లయి ఆరుగక నాగార్జున సాగరు డాం నిర్మాణం ఏప్రిల్ 28 నుండి నిలిచిపోయిన సమాచారం తెలిసి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా ఆందోళనచెందారు.

నేడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఉపకమండలం నుండి నగరానికి రాగానే నాగార్జునసాగర్ నిర్మాణ కార్యక్రమపు తాజా పరిస్థితుల్ని తెలుసుకున్నారు. విలేఖరులతో ముచ్చటిస్తూ ఆయన అవసరమైతే నాగార్జునసాగర్ వెళ్ళి పరిస్థితిని పరిశీలించి వస్తాను అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా రైతులనిమిత్తము కడెంకాలువ్యాయర్ నీటిని గోదావరిలోకి విడుదల చేయడం విషయమై విచారణా పంథాన్ని నియమిస్తారా అన్న ప్రశ్నకాయన జవాబివ్వడమైనా ఇంకా మనసుకు పట్టించుకోలేదన్నారు

తుంగభద్ర నీటి సరఫరా వ్యవహారాలు, ఇతరసమస్యలు పరిష్కరించుకోడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి మే 18వ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పను కలుస్తారు.

## 8 కలపడిపోలు, రంపపు మిల్లు, కోళ్ళ కేంద్రం పరశురామప్రీతి

### ఇందోరులో 18 గంటల దాకా అదనిమంటలు: 3 లక్షలకు పైగా నష్టం

ఇందోర్, మే 8

స్థానిక గురువానక్ కలప డిపోలో నిన్న సాయంత్రం సంభవించిన ఘోరమయిన అగ్ని ప్రమాదంలో 8 లక్షల దాకా నష్టం సంభవించడమేకాక పేటి సాయంత్రంవరకూ మంటలు అర్పబడుతూనే ఉన్నాయి.

రెండు ఎకరాల మేరలోగల 8 కలపడిపోలలోగల కలప స్టాకులన్నీ భస్మమైనాయి. అంతేకాక ఒక నివాసభవనం, ఒక రంపపు కోతమిల్లు, 2 వేల కోళ్లుగల కోళ్ళ పెంపకం కేంద్రం కూడా ఈ అగ్ని ప్రమాదంలో ఆహుతి అయినాయి.

గతరాత్రి అంతా గాలి బాగా వీచినందున మంటల్ని ఆర్పడానికి తొమ్మిది అగ్ని నిర్వాపకయంత్రాలు 18 గంటల పాటు నానాపాట్లుపడవలసి వచ్చింది. 40 మోటారు టాంకర్లలో 7 లక్షల గ్యాలనులనీరు అగ్ని ప్రమాద స్థలానికి చేరవేసి మంటల్ని ఆర్పారు.

అక్కడి నివాసభవనంలో ఉంటున్న ఆరు కుటుంబాలు నిరాశ్రయమైనవి.

రించినదనీ, లోధనా పరికరాలు, ఉపాధ్యాయుల కొరతవల్ల అన్ని కళాశాలలూ పాక్షికంగా బోధన జరిగే అవకాశం లేకపోయిందనీ, ఈ విషయాన్ని ప్రధానాశాసనసంఘం, విద్యామంత్రిత్వశాఖలు గుర్తించాయనిఅన్నారు.

## ఆకాశవాణి పదిహేనవ వార్షికోత్సవం

### ఇ. జినీరింగ్ విద్యా పరిమాణాలు

దేశమంతటా ఒకేరకంగా లేవని హోంమంత్రి భావన

కొత్తఢిల్లీ, మే 8

ఇంజినీరింగ్ పట్టభద్రులు మన దేశములో కావలసిన దానికన్న అధికమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయని హోంమంత్రి శ్రీ నందా అన్నారు.

మనుష్యశక్తి పరిశోధక సంస్థ మూడవ వార్షిక సమావేశములో పాల్గొంటూ వీరీ విషయాన్ని చెప్పారు

మూడవ ప్రణాళిక కాలములో ఇంజినీరింగ్ విద్య త్వరితగతిని విస్తరించేనిమిత్తం ఈప్రత్యేక ప్రసారాలు చేయడమైనది.

## తెలుగు సాహిత్య సదస్సు

### ఒక కవికి ప్రధాని ఇందిర మందలింపు

ఇందిరాగాంధి గ్లాఘిస్తూ ఒకకవి ఒక దీర్ఘపదను చదివాడు. కాని అందులో మహిళలు పురుషులకంటే తక్కువవారని ధ్వనించేటట్లు ఆకవి చమత్కరించాడు,

అప్పుడు ప్రధాని ఇందిర ఆకవిని మందలిస్తూ- స్త్రీలు పురుషులకంటె అల్పహీనులనుకోడం కాలదోషంపట్టినభావమని అభివర్ణించారు. హిందూ పౌరాణికగాథల్లో స్త్రీలు శక్తి స్వరూపిణిఅని "దుర్గా సప్తశతి" గ్రంథం వర్ణించిన అంశాన్ని ఆమె జ్ఞాపకం చేశారు ఈ ఆధునికకాలంలో శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక విజ్ఞానంతప్ప లింగభేదం ప్రభావం కాదని ఆమె స్పష్టీకరించారు.

## తక్షణం బంగారం కంట్రోలు ఉత్తర్వు ఉపసంహరణ

### 71 మంది ఎం. పి. ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

బంగారం కంట్రోలు ఉత్తర్వును తక్షణము ఉపసంహరించ వలసిందిగా కేంద్రాన్ని కోరుతూ వివిధపక్షాలకు చెందిన 71 మందిపార్లమెంటుసభ్యులు ఒక సంయుక్త ప్రకటన విడుదలచేశారు

బంగారంలోంగల వ్యాపారమూ నిరోధించబడలేదు, బంగారం ధర తగ్గనూ లేదు కాగా బంగారం కంట్రోలు ఉత్తర్వు లక్ష్యాలుపూర్తిగా విఫలమైనాయని వారు పేర్కొన్నారు. 88 నెలలుగా బంగారం కంట్రోలుఉత్తర్వు ఉన్నప్పటికీ దాచుకున్న బంగారము వెలికి రాలేదు; పైగా 20 లక్షల మంది స్వర్ణకారులకు నిరుపాధికత ఎదురైంది. కాగా ప్రభుత్వం బంగారం విషయములో విధానాన్ని నిర్ధారించుకోడానికి ముందు అఖిలభారతీయస్వర్ణకారసంఘ అభిప్రాయాల్ని తెలుసుకోవాలి అని ఎం. పి. లు కోరారు.

ఈ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినవారిలో ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ప్రొ॥ రంగా, అటల్ బిహారీ వాజపేయీ, ప్రకాశ్ వీర శాస్త్రి, హేమాలాదువా, ఎస్. ఎం. బెనర్జీ, ఎస్. ఎస్. ద్వివేదీ, వాజ్‌పాయ్, సి. ఎస్. అన్నాదొరై, ముల్కా గోవిందరెడ్డి, అప్పిరెడ్డి కుమారస్వామిరెడ్డి ముఖ్యులున్నారు.

## గుంటూరు జిల్లాలో బాపులా గ్రామ్యతానికి అమెరికా సహాయం

న్యూయార్కు, మే 8

పల్నాడు కాలువ కాలువ జిల్లా, గుత్తికొండ, గుండాలపల్లి గ్రామాలలో స్వయం సహాయ పథకాలు అమలు జరుపుటకు లూథరన్ వరల్డ్ రిలీఫ్ (ఎల్-డబ్ల్యు. ఆర్) సంస్థ ఆ గ్రామస్థులకు సహాయము చేసున్నది. ఇది అమెరికన్ లూథరన్ క్రియిస్తవుల అంతర్జాతీయ సహాయ సంస్థ

ఈ పథకాలద్వారా ఈ పల్లెలకు రెండు రోడ్లు, రెండు మంచినీటి బావులు అరమాసాలలో నిర్మిస్తారు. ఇందుకు గాను ఈ సంస్థ 1000 డాలర్లు రొక్కము, ఐదు టన్నుల ఆహార పదార్థాలు సహాయం చేస్తుంది.

జాలకట్లు, గ్రామంనుంచి ఒక రోడ్డు నిర్మిస్తారు. ఆ ఊళ్ళో మంచి నీటి బావి ఒకటి త్రవ్వుతారు. గత సెప్టెంబరులో వచ్చిన వరదలలో ఇళ్ళు పోగొట్టుకొన్న నిరాశ్రయులకోసము ఊరి నిర్మాణం జరిగింది.

ఈ ఊరిలో పనులు లేనివారికి ఈ కార్యక్రమాలలో పనులు కల్పించటం జరుగుతుందని ఈ సంస్థ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి రెవరెండ్ ఓ. ఆర్. నీల్సన్ చెప్పారు. వీరికి రోజూ అయిదు పౌండ్ల గోధుమ, కొంత డబ్బు వేతనం క్రింద ఇస్తారు. ఈ రెండు పథకాలకు 890 డాలర్లు ఖర్చు అవుతుంది వేతనాలకు గాను సుమారు 5880 పౌండ్ల గోధుమ పంపిణీ చేస్తారు.

మూడవ పథకం గుండాలపల్లి నుంచి మెయిన్ రోడ్డువరకు అరమైలు రోడ్డు నిర్మించటం. ఈ పల్లెలో 500 మంది నివసిస్తున్నారు గుండాలపల్లి లోకూడా హెచ్చుమంది వరద బాధితులే

ఈ పథకానికి సుమారు 4820 పౌండ్ల గోధుమ, 182 డాలర్ల డబ్బు ఖర్చు అవుతుంది.

ఇలాగే వరద బాధితులకు పునరావాసం కల్పించిన గుత్తికొండలో వది అడుగుల వ్యాసం. 16 అడుగులలోతు గల ఒక మంచినీటిబావి త్రవ్వుతారు.

ఇందుకు 285 పౌండ్ల గోధుమ 105 డాలర్ల డబ్బు వేతనాలకు గాను ఖర్చు అవుతుంది ఇవిగాక నిర్మాణ సాధన సామగ్రి సహాయంకూడా చేస్తున్నారు.

ఈ నాలుగు కార్యక్రమాలలో అవసరమైన ప్రత్యేక సాధన సామగ్రికి. సమకూర్చటానికి ఇంజనీరుకు గాను మరొక 460 డాలర్లు విరాళం ఇచ్చారు.

గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల అధ్యాపకులొకరి అధ్యక్షతన నర్సరీ ముగ్గురు సభ్యులు గల నొక కమిటీ ఈ పథకాల నిర్వహణను పర్యవేక్షణ చేస్తుంది.

ఈ కార్యక్రమానికి చేటాయించిన గోధుమను అమెరికా ప్రభుత్వం విరాళంగా ఇచ్చింది.

ఇండియాలోని ఆంధ్ర ఎకానొమికల్ లూథరన్ చర్చివారు చేసినవిజ్ఞప్తి ఫలితంగా ఎల్. డబ్ల్యు ఆర్. తనసహాయం చేస్తున్నది. అమెరికన్ జాతీయ క్రైస్తవ సహాయ సంస్థ లూథరన్ వరల్డు ఫెడరేషన్ అంతర్జాతీయ శాఖతన సహాయానికి సిఫారసు చేశాయి.

....

## మిజో విద్రోహులచే దోపిడీ దాడులు

షిల్లాంగ్, మే 8

తెల్లాచెదరయిపోయిన మిజో విద్రోహులు ప్రస్తుతం కచార్ జిల్లా ప్రాంతాలలో వరుసగా ప్రజల ఆస్తులమీద దోపిడీలకు దాడులు జరుపుతున్నారని అధికారవర్గాలు తెలుపుతున్నవి.

ఇటీవల తేయాకు తోటల ప్రక్కనే ఉన్న ఒక అటవీ శాఖ ఇన్స్పెక్షన్ బంగళాపై 12 మంది సాయుధమిజో దుండగులు దాడిచేసి కొంత నగదును, ఆస్తిని లూటీచేసినట్టు వివరాలు తెల్పుతున్నాయి.

## పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్ల నైనా స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ డి. హాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యౌవనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంశయము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-00 నుండి రా॥ 9-00.

**మేనేజర్**
**కుల్దీప్ మెడికల్ హాల్**
(1947 స్థాపితము)
మొకరంజాహీరోడ్,
మోజంజాహీమార్కెట్ వద్ద,
హైదరాబాద్.

అమెరికన్ ఉపాధ్యక్షుడు హంఫ్రీతో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎడమప్రక్కన భారతీలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ వున్నారు.

అమెరికాలో ఇటీవల భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అమెరికన్ ఉపాధ్యక్షుడు సర్ రాబర్ట్ హంఫ్రీని కలుసుకున్నారు.

# భారత రాజగురువు గోఖలే

శ్రీ పి. కోదండరావు

మహాత్మాగాంధి గోపాల కృష్ణగోఖలే తమ మహాత్మా గోఖలే అని, మహనీయ గోఖలే అని అమిత గౌరవ ఆదరాలతో పిలుస్తూ ఉండేవారు. బాలగంగాధర్ తిలక్, ఫిరోజ్ షా మెహతా, మహదేవ గోవింద రానడే, బాలగంగాధర తిలక్ లవంటి మహనీయ దేశభక్తులు తోడరో ఉన్నా, గోఖలే తమ "రాజగురు" అని మహాత్మాగాంధి చెప్పేవారు. స్ఫటికం అంతటి స్వచ్ఛత, గొర్రె పిల్లకుగల సాధుత్వము మృగరాజుకు ఉండే ధైర్యము. గోఖలే పుట్టిన పుచ్చుకున్నారనీ, రాజకీయ రంగములో ఆయనకు ఆయనే సాటి అని మహాత్మాగాంధి అభివర్ణించారు భారత జాతీయోద్యమ రంగములో, ఆయన మహర్షి సైనికునివంటి వాడనీ ఆయన జీవితము ఆదర్శ ప్రాయమైనదనీ, ఆయన మరణముజాతీయోద్యమ రంగములో గొప్ప త్యాగము వంటిదనీ శ్రీమతి సరోజినీ నాయుడు గోఖలేను గురించి అభివర్ణించారు.

గోపాలకృష్ణ గోఖలే 1866 మే 9వ తేదీన జన్మించారు. ఆయన తమ 20వ యేటనే ప్రజాసేవా రంగములో కాలు పెట్టారు ఆయన దక్కన్ ఎడుకేషన్ సొసైటీలోచేరి. దాని తరపున 30 సంవత్సరాలు సేవ చేస్తానని వాగ్దానము చేశారు.

అతిస్వల్పమైన ప్రతిఫలానికి ఆయన ఆసంస్థలో సేవచేశారు అతిచిన్న వయస్సులో, ఆయన 49వ యేట 1915 ఫిబ్రవరి 19న గోఖలే పరమ పదించారు ఆయన జీవితము అకుంఠితమైన, నిష్కళంకమైన, ప్రజా సేవకు అంకితము చేశారు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన వారందరిలో ఆయన పిన్న వయస్కుడు. 1905లో, తన 80వ ఏట గోఖలే భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పీఠాన్ని అలంకరించారు

భారత దేశానికి స్వరాజ్యము సంపాదించడమే గోఖలే జీవిత లక్ష్యము. అస్వరాజ్య రక్షణకు కృషి చేయడము ఈతరము వారి లక్ష్యము భారతదేశములోని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులందరు భారతీయులే ఉండాలని ఆరోజులలో గోఖలే ఆందోళన చేశారు. చేశారు ఆరమస్య ఈనాడు పరిష్కారమై, శేషలము చారిత్రిక విషయముగా నిల్చిపోయింది.

గోఖలే తమ గురువు న్యాయమూర్తి మహాదేవ గోవింద రానడేని గురించి చెపుతూ ఆయనతో వ్యక్తిగత సంబంధముగల యువకులు, దైవ సాన్నిధ్యంలో ఉన్నట్లుగా అనుభూతి పొందేవారనీ, దుష్టతలపులను దరికి రానీయకూనే భయపడేవారనీ చెప్పేవారు. పరిగా ఇదే గోఖలేకు కూడ వర్తిస్తుంది. ఫెర్గూసన్ కాలేజిలో గోఖలే 18 యేళ్ళు పనిచేసి, జాతీయ సేవారంగములో కాలుపెట్టారు. అక్కళాశాలకు విద్యార్థులు చెప్పుతూ యువకోత్సాహముతో, కొన్ని సంవత్సరాలు సేవ చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చగానికి నాకు అవకాశము కలిగించినందుకు భగవంతుడికి మనఃపూర్వక అభినందనలు తెలుపుతున్నానని గోఖలే అన్నారు. ఇంకా ఇలా అన్నారు: "ఇతరులంటె కఠినమైన, క్లిష్టమైన, దేశసేవా రంగములో అడుగు పెడుతున్నాను ఈ మార్గాన్ని అనుసరించమని నా అంతరాత్మ ప్రబోధించింది. అందువల్ల ధైర్యముతో ముందడుగు వేస్తున్నాను దేశప్రజల శ్రేయస్సుకోసము కృషి చేయడానికి జాతీయ సేవా రంగములోకి అడుగు పెడుతున్నాను."

"జాతీయోద్యమ నిర్వహణలో అనేక అగ్నిపరీక్షలకు గురి కావాలి, గమ్యము చేరకపోవచ్చు చేరవచ్చు ఎవరూ ఇదమిత్థముగా చెప్పజాలరు అయితే అకుంఠితమైన భక్తి, విశ్వాసాలతో, నిష్కామసేవ చేయడమే నా విధ్యుక్త ధర్మము" అని కూడా గోఖలే ఆనందార్థముగా చెప్పారు.

1905లో గోఖలే పూనాలో సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీని స్థాపించారు, ఆసంఘము నిజ భావనా యొక్క ఉపోద్ఘాతములో గోఖలే వివరించిన అంశాలు ఎల్లకాలానికు స్థిరముగా ఉండిపోయేవి ఆ ఉపోద్ఘాతములో ఇలా ఉంది. దేశసేవకు ఇటీవల ఉన్నత్వమైనవరిగణనలకు విస్తున్నది. మన జన్మభూమిపట్ల ప్రేమగౌరవాలు ప్రజలందరిలో ఎక్కువగా కన్పిస్తున్నాయి ఇప్పటికిపాధించిన ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి, అంటే చిట్టడవిని నరికివేసే పుండాలు వేశారని అర్థము. ఆ పునాదులమీద కట్టడాలను నిర్మించవల్సిన పని మిగిలి ఉన్నది. ఈ మహత్తర బాధ్యతలకను గుణమైన హృదయ పూర్వక కృషి, త్యాగాలూ అవసరము.

ప్రజాసేవ ఆధ్యాత్మిక దృష్టితో మిళితమై ఉండాలి. జన్మభూమిపట్ల ప్రేమకే ప్రాధాన్యము ఇచ్చి, తక్కిన వన్నీ అప్రధానములుగా భావించాలి మాతృభూమి కోసము దేనే ప్రతి త్యాగము ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇస్తుంది. ఈలక్ష్య సాధనలో, ఎట్టి అడ్డంకులూ, అవాంతరాలూ, వచ్చినా ధైర్యముతో ఎదుర్కొని ముందుకు సాగాలి.

గోఖలే ఉదాత్తతనూ, సచ్ఛీలాన్నీ దయార్ద్రతను విశదంచే ఉదంతము ఒకటి ఉంది. తన 29వ ఏట గోఖలే లండన్‌లో వెళ్ళినప్పుడు ముందు భారత ఆర్థిక పరిస్థితిని గురించిసాక్ష్యం ఇచ్చారు. ఆయన ఇచ్చిన సాక్ష్యము గొప్పగా ఉందని అందరూ ఆయనను శ్లాఘించారు. అది ఆయన కెంతో ఆనందము కలిగించింది. ప్లేగు వ్యాధి వ్యాధిగల సహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నప్పుడు కొంతమంది బ్రిటిషు సైనికులు భారత స్త్రీలపై అత్యాచారము జరపారన్న ఫిర్యాదులు లండన్‌లో ఉన్నప్పుడు ఆయన కందాయి, పది మందికి తెలిసేటట్లు బాటికి ఆయన ప్రచారము ఇచ్చారు. ఆయన భారతదేశము తిరిగి రాగానే, ఆ అభియోగాలను నిరూపించ వలసిందని కొంతమంది ప్రభుత్వం ఆయనను ఆదేశించింది. అధికారులకు ప్రచారం ఇవ్వవలసిందని మీ మీ అధికారులను విరూపించడానికి తగిన సాక్ష్యాధారాలు చూపమని తనకు ఆ సంగతి చెప్పినవారు చెప్పి, తప్పుకున్నారు. దానితో అడుగుకు తగు సాక్ష్యాధారాలు లేక పోయాయి. కాని పెద్ద మనిషి కాబట్టి, అధారములేని అభియోగము చేసినందుకు ఆయన ఎంతో ఉదాత్తముగా, ప్రభుత్వానికి, బ్రిటిష్ సైనికులకూ బేషరతుగా క్షమాపణ చెప్పుకున్నారు గోఖలే ఉదాత్తతకూ ఇది మంచి నిదర్శనము. అలాగే, శ్రీ రాండ్ అనే ఒక బ్రిటిషు అధికారి జబ్బుపడి చావు బ్రతుకుల మధ్య అల్లాడుతున్నప్పుడు ఆయనపట్ల గోఖలే ఎంతో సానుభూతి ప్రకటించారు.

బ్రిటిషు ప్రభుత్వానికి తమూపణ చెప్పుకున్నందుకుగాను భారతీయులలో ఒకవర్గము గోఖలేను గర్హించింది. అందుకు ఆయనెంతో బాధపడ్డారు ప్రజాసేవా రంగములోనుంచి విరమించాలనికూడా ఆయన తలపెట్టారు. కాని వివేకముగల కొంతమంది బ్రిటిషు, భారతీయ స్నేహితులు సహకారం స్వీకరించి ఆయన ఆ తలంపు విడనాడారు. కాని కొంతమంది వదిలేశారు ఆయన ప్రజా సేవారంగము నుంచి విరమించుకోవాలని పట్టు పట్టినపుడు, వారిని ఆయన ఇచ్చిన సమాధానమిది.

నేను ఎవరి ఆజ్ఞామేరకు సేవాపథంలో ప్రజాసేవకు పూనుకోలేదు అలాగే ఎవరు కోరినా నేను ప్రజాసేవారంగం నుంచి విరమించుకోను.

ఎంతో కర్తవ్యనిష్ఠతో ఆయన ప్రజాసేవ సాగించారు. నిస్వార్థంగా కృషి చేశారు.

స్థూలముగా చెప్పాలంటే, రాజ్యాంగ పద్ధతులద్వారా స్వరాజ్యము సాధించాలనీ, బ్రిటిషు సామ్రాజ్యములో భారత దేశము భాగముగా ఉండాలనీ ఆయన వాదము, కాని, వాటి అతివాదులు ఆదుకు పూర్తిగా విరుద్ధము వీరద్ధతులను అనుసరించి బ్రజానికే స్వరాజ్యాన్ని సాధించుకోవాలని బ్రిటిషు సామ్రాజ్యమునుంచి విడిపోవాలనివారి వాదము.

"మన దేశం విదేశ దాస్యములో వుండడముచూసి సంతరపడేటంత నీచులమా, ఆత్మగౌరవము లేని వారమా అని మీరు అనుకుంటున్నారా?" అని ఆయన తన భారతీయ విమర్శకులను మారు ప్రశ్న వేశారు" వినయితే, యీతడుమే భారత దేశానికి స్వాతంత్ర్యము కావాలని వేడు కోరుచున్నాను" అన్నారాయన. "అని అతిసాహస్యమా?" అని ఆయన అడిగారు భారత దేశములో అల్లకల్లోలం కలిగించడం కలిగే దేశములో శాంతి భద్రతలుం చేసే పగతిని సాధించడం వీలవుతుంది. బ్రిటిష్ రాజకీయజ్ఞులు క్రమేణా రాజకీయసంస్కరణల ద్వారా భారత పాలనలో భారతీయులకు యితోధిక ముగా స్థానమిస్తూ, భారతీయులకు హెచ్చుపాలనాధికారాలిస్తూ వచ్చారు. 1947 నాటి భారత స్వాతంత్ర్యం చట్టముతో ఆ కార్యక్రమం పూర్తయింది. భారతదేశం కామన్వెల్తులో పూర్తిసభ్యత్వం కలిగివుంది.

బాలగంగాధర తిలక్ కూడా భారత దేశానికి స్వయం పరిపాలనాధికారము వుండాలనీ, బ్రిటిష్ కాకు న్వ లులో యితర సభ్యులతోపాటు భారత దేశానికి కూడా సమానమయిన ప్రతిపత్తి వుండాలనీ అన్నారు.

"బాగరవసయిన పాలక పద్ధతులను ప్రవేశ పెట్టడములోనే గాక, భారతదేశములోని వివిధ జాతులను సంఘటితపరిచి కర్తిమేణా వారిని ఒక సమైక్యజాతిగా రూపొందించడములో కూడా బ్రిటిష్‌పాలన భారత దేశానికి ఎనలేని ప్రయోజనం చేకూరుస్తోందన డం సముచితం అన్నారు తిలక్ ఇవి గోఖలే భావాలే.

దాస్యములో వున్న ఏ దేశమైనా రాజ్యాంగ పద్ధతులలో స్వాతంత్ర్యం సంపాదించిన ఉదంతాలు చరిత్రలో ఏమయినా వున్నాయా అని చాలా మంది గోఖలేను సవాలు చేశారు. చరిత్రలో తుది అధ్యాయం యింకా ముగిసి లేదనీ, బ్రిటన్, భారతదేశాలే అట్టి చరిత్రనుసృష్టించగలవనీ ఆయన నమ్మకము చెప్పారు ఆయన చెప్పిన మాటలు అక్షరాలా నిజమయ్యాయి రాజ్యాంగ పద్ధతుల ద్వారా బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించిన భారత స్వాతంత్ర్య చట్టం నిబంధనల మేరకు 1947లో భారత దేశం స్వాతంత్ర్యం పొందింది బ్రిటిష్ సామ్రాజ్యములో వుంటూనే భారతదేశం స్వతంత్రంగా వుండవచ్చునన్న ఆయన రాజకీయ జోస్యంకూడా నిజమయింది. స్వతంత్ర భారతదేశం కామన్వెల్తులో సభ్య దేశముగానే వుండిపోవచ్చు.

# అయిదుగురు భారతీయ శాస్త్రజ్ఞులకు పటుమల్ ఫౌండేషన్ సన్మానం

హోనలూలూ, మే 8

అయిదుగురు భారతీయ విజ్ఞాన శాస్త్రజ్ఞులు తమతమ రంగాలలో విశిష్టమైన కృషి చేసినందుకు పటుమల్ ఫౌండేషన్ అనే అమెరికన్ ధార్మిక సంస్థ వారిని సన్మానిస్తున్నది. భారత దేశంనుంచి హవాయి (అమెరికా) వెళ్ళి స్థిరపడి అనేక వ్యాపారాలు చేసి, గొప్ప వదాన్యుడుగా పేరు పొందిన జి పటుమల్ పేరిట ఈ ధర్మసంస్థ సంస్థ ఏర్పడింది శ్రీ పటుమల్ 1959 లో మరణించారు.

ఈ సన్మానం పొందే అయిదుగురిలో నల్గురు శాస్త్రజ్ఞులకు పటుమల్ స్మారక పథకంతో పాటు ఒక్కొక్కరికి 1000 డాలర్లు రొక్కం ఇస్తారు. ఆ శాస్త్ర వేత్తల పేర్లివి-

జీవరసాయనశాస్త్రజ్ఞుడు. పి సుబ్బరాయశర్మ ఎం. ఎస్ సి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్) పిహెచ్ డి. (పిస్కాట్సిన్ యూనివర్సిటీ).

వీరు తెనుగుసీమలోని ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జీవరసాయనశాస్త్ర (బయోకెమిస్ట్రీ) ప్రొఫెసరుగాను, ఆశాఖ అధిపతిగాను ఉంటున్నారు.

దంత వైద్య శాస్త్రం-రాయబహదూర్ డాక్టర్ లక్ష్మీనారాయణ్ మాథుర్ (కాశీహిందూ విశ్వవిద్యాలయంలో దంత వైద్య శాస్త్ర బోధకులు)

వీరు ఎలెక్ట్రికల్ డెంటల్ ఎలెక్ట్రిషియాలనే ఒక కొత్త పద్ధతి కనిపెట్టారు ఎలెక్ట్రో-మెడికల్ కరెంటును ఉపయోగించి నొప్పి లేకుండా పళ్ళు పీకే పద్ధతి ఇది.

ఔషధం-నిర్మల్ కుమార్ దత్త: ఎం. బి. బి. ఎస్ (కలకత్తా యూనివర్సిటీ): పిహెచ్‌డి (ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ)

వీరు బొంబాయిలో హాఫ్కిన్స్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంటు డైరెక్టరు.

కలరావ్యాధికి సంబంధించిన వివిధ విషయాలు పరిశోధించినందుకు వీరికి బహుమానం లభించింది.

వదార్థ విజ్ఞాన శాస్త్రం-శ్రీ కృష్ణ జోషి, ఎం ఎస్‌సి. పిహెచ్‌డి. (అలహాబాద్ యూనివర్సిటీ).

అలహాబాదు యూనివర్సిటీలో లెక్చరర్ గా ఉన్నారు.

1957 ప్రారంభంలో ఢిల్లీలో ఉత్సవము ఏర్పాటుచేసి వీరికి బహుమతులు సమర్పిస్తారు.

విదేశాలలోఉండి విశిష్టకృషి సల్పిన ప్రవాసి భారతీయ శాస్త్రజ్ఞులకు మానవ కారుణ్యవాదులకు ధర్మసంస్థ విశిష్టకృషి పథకం ఒకటి ఏర్పాటు చేసింది. ఈ పథకం మొదటిసారి శ్రీ నరేంద్రసింగ్ పానీ, డి ఐ సి, పిహెచ్ డి (ఇంపీరియల్ సైన్స్ కాలేజి, లండన్)కి లభించింది.

ఈయన వదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త పాలోఆల్టో (కాలిఫోర్నియా) లో ఆస్ట్రిక్స్ టెక్నాలజీ కంపెనికి ప్రెసిడెంటు ఈసంస్థ పరిశోధన అధిపతి.

పటుమల్ ఫౌండేషన్ హోనలూలు లో 1942 లో ఏర్పాటు యింది. ఇండియా, అమెరికాదేశాల మధ్య స్నేహ, వదాన్యవృద్ధికిఈసంస్థ ఎంతో కృషిచేసింది. అమెరికాలో ఉన్నతపరిశోధనకృషి చేసుకొనటంలో ప్రముఖ భారతీయులకు తోడ్పడింది. కొందరు ప్రముఖ భారతీయులేక అమెరికన్ విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలు ఏర్పాటు చేయించింది. ఈసంస్థ ఆహ్వానంపై అమెరికాలో ఉపన్యాస పర్యటనలు చేసినవారిలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి ప్రముఖులున్నారు. ఇండియాలో ఉన్నతవిద్యాభ్యాసం చేసి విద్యార్థులకు వందల సంఖ్యలో స్కాలర్ షిప్పు లిచ్చింది. అనేక అమెరికన్ కాలేజీలు యూనివర్సిటీలు భారతీయ గ్రంథాలను తమ తమ గ్రంథాలయాల నిమిత్తం కొనటానికి ఈసంస్థ ధన సహాయం చేసింది. రెండేళ్ళకొకసారి ఈసంస్థ అమెరికాలో ఇండియానుగురించి వెలువడే ఉత్తమ గ్రంథానికి బహుమతి ఇస్తుంటుంది. ఇంకా అనేక సేవా కార్యాలు చేస్తుంటుంది ధర్మసంస్థ.

# నిజామాబాదుపై ఆర్.టి.సి. అధికారుల సవతి తల్లి ప్రేమ!

## శ్రీ వి.వి. రాజుకు ప్రజల విజ్ఞప్తి

(గోలకొండ పత్రిక విలేకరి)
నిజామాబాద్, మే 8

నిజామాబాదు పట్టణము తెలంగాణాలో వ్యాపారమునకు ముఖ్య కేంద్రము. ఇక్కడికి పలు జిల్లాల నుంచి ప్రజలు వచ్చి పోతూ ఉంటారు. నిజామాబాదు జిల్లా అన్నివిధాల అభివృద్ధి చెందుతూనే ఉన్నది. నిజామాబాదు పట్టణములో ఆర్.టి.సి. డిపోఉన్నది. కాని ఆడిపో నామకార్థానికి ఉన్నదని చెప్పకతప్పదు. ఈ డిపో బస్సులు చాల అధ్వాన్న స్థితిలో ఉన్నవి డిపోనుంచి బస్సులు వెళ్ళటమే ఆలస్యము. అందులో దారిమధ్యలో అక్కడక్కడ చెడిపోతున్నాయి. ఈ డిపోలో చాలా బస్సు లన్నీ చెడిపోయిన డొక్కు బస్సు లే ఉన్నాయనీ. పాత బస్సులు అధికారుల ద్వారా తెలుస్తున్నవి, ప్రజలు గంటలతరబడి స్టేజీలవద్ద బస్సులకొరకు వేచి ఉండటము కనబడుతున్నది. ప్రయాణీకులు బస్సులో ఎక్కినప్పుడు ఎక్కుతున్నారు. కాని ఆబస్సు గమ్యస్థానమునకు చేరునా అన్నది అనుమానాస్పదముగా ఉన్నది. డిపోలో తగినన్ని బస్సులులేక కొన్నిరూట్లు రద్దు చేసినట్లు వినికిడి. ఆర్.టి.సి. అధికారులు నిజామాబాదుపై సవతితల్లి సేవ చూపుతున్నట్లు ప్రజలు చెప్పుకొనుచున్నారు. ప్రజల సౌకర్యార్థము ఏర్పాటు చేసిన సంస్థగతి ఇలా ఎదుకన్నదని ప్రశ్నించకతప్పదు నిజామాబాదు జిల్లా ప్రజలు అమాయకులని తలచి ఆర్.టి.సి. అధికారులు తమ ఆధిపత్యమును ఇష్టమువచ్చినట్లు చెలాయించుచున్నట్లు కనబడుతున్నది. జిల్లా శాసన సభ్యులు, నాయకులు ప్రజలు కష్టములకు గురి అవుతుంటే చూస్తూఊరుకొంటున్నట్లు ప్రజలు విమర్శించుచున్నారు.

అనుభవజ్ఞులు సామర్థ్యముగల శ్రీ వి.వి. రాజుగారి అధ్యక్షతలో ఇలా జరగటము విచారకరమైన విషయము నిజామాబాదు పట్టణమునకు ఈమధ్య డివిజనల్ కంట్రోలర్ గారు అనుభవస్థులనట్లు తెలుసుకొని, స్టేషన్‌లోని బస్సు స్టాండుకు ఒక మేదరి తడకల షెడ్డు నిర్మించారు. అడ్వాన్సుబుకింగ్ నిమిత్తం ఒకటి శాశ్వతంగా తడకలతో గది నిర్మించారు డివిజనల్ కంట్రోలరు గారు తనఖ చేసి వెళ్ళిన రెండు మూడు రోజులలో అడ్వాన్సు బుకింగ్ మూతబడినది. నిజామాబాదు స్థానిక కంట్రోలర్ తో బస్సులు సరిగా రావటములేదని చెప్పితే బస్సులువచ్చినప్పుడు ఎక్కండని తిరిగి జవాబిస్తారు. తి వ తేదీ కామారెడ్డి నుంచి నిజాంసాగరు వెళ్ళుటకు ఉదయం 8 గంటల నుంచి పన్నెండు గంటల వరకు బస్సు వెళ్ళలేదు ఆర్.టి.సి. కైర్మన్ శ్రీ వి.వి. రాజుగారు పై విషయములను పరిశీలించి తగు చర్యలు తీసుకొనగలరని ప్రజలు ఆశ్యర్థిస్తున్నారు.

....

# గుడివాడలో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతి జన్మదినోత్సవము

గుడివాడ, మే 8

పామర్రు భారతీ సన్మాన సంఘాధ్వర్యమున ఆంధ్ర సేవరి పత్రికా సంపాదకులయిన శ్రీ పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రిగారి 70 వ జన్మదినోత్సవము రేపు సాయంత్రము 5 గంటలకు శ్రీ ఓరుగంటి సుబ్బారావుగారి భవనములో జరిగింది. సభాధ్యక్షత శ్రీ శ్రీరాం వీరబ్రహ్మశర్మగారు సభాధ్యక్షత వహించారు.

శ్రీ కూచిభొట్ల మార్కండేయ శాస్త్రిగారు దైవ ప్రార్థన చేశారు. అధ్యక్షులు శ్రీ శాస్త్రిగారి దేశసేవను గూనియాడారు శ్రీ భారతీ సన్మాన సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు, శ్రీయుతులు జాస్తి వెంకటనరసయ్య, షేక్ అలీ, డాక్టరు ఏ యన్. రావు, గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, సభాపతి గొట్టిపాటి బ్రహ్మయ్యగారు పంపిన సందేశములను చదివి భారతీ సన్మానసంఘము తరపున సన్మానపత్రమును చందనశాంబూల ఫలపుష్పములను నూతన వస్త్రములను శాస్త్రిగారికి సమర్పించారు. శ్రీ వీరబ్రహ్మకవిగారు ఖద్దరుశాలువను చందనాదులను సంగి సత్కరించారు.

శ్రీ కోడూరి శ్రీరాములుగారు శాస్త్రి రచించిన పద్యములను శ్రీ తేళుమళ్ళ రామచంద్రరావుగారు పంపిన పద్యములను జదివారు. శ్రీయుతులు యల్లంరాజు విజయ రామయ్య ఓరుగంటి సుబ్బారావు, పి సూర్య ప్రకాశరావు, కిరెడ్ల వరసింహంగార్లు శ్రీ శాస్త్రిగారు దేశభక్తులు, నిరాడంబరులు, స్వార్థ రహితులని ప్రసంగించి భారతీ సన్మానసంఘము చేయుచున్న కృషిని గూనియాడారు. శ్రీ శాస్త్రిగారు కృతజ్ఞతను తెలియజేశారు.

శ్రీ దుర్గామల్లికార్జున రావుగారు భారతీసన్మాన సంఘము తరపున వందన సమర్పణ చేశారు

## లేఖావళి

### అధిక ధరలను అరికట్టాలి

అయ్యా!

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచుట శ్లాఘనీయము. ఉద్యోగుల జీతాలుపెంచి పెంచినది వర్తమాన పరిస్థితి ప్రకటన వెలువడ ముందే మార్కెట్‌లో ప్రతి వస్తువు ధరలు ముఖ్యంగా తిండిగింజలు, వస్త్రము నెల ధరలు అకాశాన్నంటుతున్నవి. ఉద్యోగులకు నిజానికి అలవెన్సు, తదితర అలవెన్సులు తగినంతగా పెంచకపోయినదము చేత సామాన్య జీవన ప్రజానీకపరిస్థితులు కడుతగా ప్రాయంగా తయారయినవి

అధిక ధరలనే విషమరూపము ధరించిన పనవానికి ఎస్-జి-వోలు జీతం సంఖ్యలో మార్చి 28 వ తేదీన హైదరాబాదులో జరిపిన ప్రదర్శనములో అనంఖ్యాకముగా అన్ని పార్టీల వారు పాల్గొనటచేత ప్రభుత్వానికి కొన్ని లక్షలరూపాయల నష్టం సంభవించింది. దీనికంతటికి ఎస్-జి-వోలే కారణులని ముఖ్యమంత్రి గారు పలు సందర్భాలలో పేర్కొన్నారు. నిత్యజీవితావసరవస్తువుల ధరల పెరుగుదలను అరికట్టినట్లయితే తమ జీతాలు పెంచవలసిన పనిలేదనవాదన మంచిదే కరువు నష్టపరిహారం ధరలను పెంచుతూ పోతే ప్రజల పాలిటా లతో చెలగాటమాడుతున్న పెద్ద పెట్టుబడిదారులపై ప్రభుత్వము తీసుకొనే ధరలను ఇష్టానుసారంగా పెంచుతూ ఉన్న వారిని ఉపేక్షించినచో ఇక సామాన్యమైన పనుడు తగినయిగంలో కడుపునిండ కూడుకు పోయేలేదు

మన ప్రజా ప్రభుత్వము పేద ప్రజల నిజమైన పానుభూతితో ఆలోచించి అధికధరలను అరికట్టి, ప్రజా విశ్వాసమును చూరగొనగలదని ఆశిస్తున్నాము.

ఇట్లు
హైదరాబాదు-1 వి. రాజేశ్వర్ గంగపుత్ర, చేపల బాబురావు గంగపుత్ర

...

### పాల సరఫరా కేంద్రాలలో తప్పుడు కొలతలు

అయ్యా,

అంటవగరాలలో ప్రభుత్వం పాలసరఫరా కేంద్రాలను ఏర్పరచి ప్రజలకు కల్పించిన సౌకర్యము ప్రశంసనీయమైనది. కాని ఈ కేంద్రాలు కార్యాహాలు తరచుగా చేయుచున్న అవకతవకలవల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉంటున్నది. ఈకేంద్రములలో ముఖ్యముగా పాలు తక్కువగా కొలవడం పరిపాటిగా జరిగిపోవుచున్నది. అంతే కాక చిల్లరతక్కువలు యివ్వకపోవడం, తమ అభిమానులకు "బ్యూ" పద్ధతిలోను, కోటాతగ్గించడంలోను పాటిస్తూ వైఖరి అవలంబించడం జరుగుతున్నది. విద్యానగర్ (పోస్టాఫీస్‌ముందు) కేంద్రము యిట్టి అవకతవకలకు కేంద్రముగా వుంటున్నది. కావున ప్రభుత్వం వారు యీకేంద్రాలను అప్పుడప్పుడు పరిశీలించి యీ అవకతవకల నివారించుటకు మనవి చేయుచున్నాము.

ఇట్లు
హైదరాబాద్ వి. విశ్వేశ్వరరావు

...

### ప్రపంచశాంతి సాధనకు కృషి చేయండి

ప్రపంచదేశాలకు వారు, టిలోం విజ్ఞప్తి

బీరూట్, మే 8

ప్రపంచ శాంతి సాధనకు కృషి చేయవని, బల్గేరియా, పబ్లిక్ అధ్యక్షులు వాజర్, యుగోస్లావియా అధ్యక్షులు టిటోలు ప్రపంచ దేశాల

## విశాఖపట్నం రేవు ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ, మే 8

విశాఖపట్నం రేవుద్వారా ఎగుమతి దిగుమతులమూలముగా 1964-65లో అంతకుముందు సంవత్సరముకంటె రు. 86 లక్షల 20 వేలు అదనపు ఆదాయం వచ్చింది. 1963 - 64 లో రు. 216.96 లక్షలు ఆదాయం రాగా 1964-65లో ఆదాయం రు 258.16 లక్షలకు పెరిగింది. ఇనుప ఖనిజము, మాంగనీస్ ఖనిజం ఈ రేవు ద్వారా పెద్ద మొత్తాల ఎగుమతి కావడము రేవా, యంత్రాల విడిభాగాలు మొదలయినవి విరివిగా దిగుమతి చేసుకోవడం చేత ఈ రేవు ఆదాయం పెరిగింది.

ఈ రేవు నిర్వహణ ఖర్చు 1963-64 లో రు. 155.08 లక్షలు కాగా ఈ ఖర్చు 1964 - 65 లో రు. 198.88 లక్షలకు పెరిగింది.

## నిజామాబాద్‌లో త్వరలోనే మూడో కళాశాల

(మా విలేఖరి)

నిజామాబాదు, మే 8

నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల నిర్మాణ నిమిత్తం దాదాపు 8 లక్షలు వసూలు అయినాయి. కళాశాల భవనం నిర్మాణము మరుకు పాగుతూ వున్నట్లు కమిటి అధ్యక్షులు శ్రీ వి. కె రెడ్డి అన్నారు. ఈ కళాశాల ఆవరణ 120 ఎకరములు ఉన్నదనీ, జూలై నెలలో కళాశాలయందు వి. యు. వి డిగ్రీకోర్సు ఆరంభించవచ్చునని తెలుస్తున్నది. నిజామాబాదు జిల్లాలో ఇది మూడవ ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల కాగలదు.



## హైదరాబాదు-ఎ

మంగళవారం మే 10

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, కారంక్రమ వివరణ, 6-10 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే), 6-40 అం-వా. 6-45 మాతృభాష. 6-50 వాద్య గోష్ఠి, 7-00 తె-వా. 7-15 విజయవాడవలె, 7-45 గేయమాలిక. 8-00 అం-వా, 8-15 హిం-వా; 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణ మూచన ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి. (విజయవాడ నుండి రిలే), 1-30 అం-వా, 1.40 చిత్రసీమ, 1-50 తె-వా, 2-00 వాతావరణ మూచన. సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 గంగూబాయ్‌హంగల్, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 విజయవాడవలె, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), హైదరాబాద్ కడపటి మార్కెట్ మే 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష, (విజయవాడ నుండి రిలే), 7-35 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7-30 రేడియో వార్తా వాహిని. 7-45 శ్రీదారంగ సమీక్ష, 7-55 విరామ సంగీతం, 8-00 మీరుకోరినపాటలు, 8 30 ఢిల్లీ నుండిరిలే, 8-40 ఇసూరత్ హుస్సేన్ ఖాన్. 8-50 పార్లమెంటులో నేడు. 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గోపాలకృష్ణ గోఖలే, 10-30 అం-వా. 10-35 వాతావరణ మూచన, అవగణమన. ప్రసారసమాప్తి.

## హైదరాబాదు బి

89 42 మీ (8355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము (తరువాయి)

49 32 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వాతావరణమూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె, 2-10 వాద్యసంగీతం, 2-20 హైదరాబాదు ఎవలె 2-30 ప్రసారసమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7.00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఫోకస్, 9 30 హైదరాబాద్ ఎవలె. 10-35 వాతావరణ మూచన, అవగణమన, ప్రసారసమాప్తి

## విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం. ప్రసార విశేషాలు. 6-10 భక్తిరంజని, 6-40 అం-వా, 6-45 మాతృభాష ముత్తావళి, 6-50 వాద్య సంగీతం, 7-00 తె-వా, 7-15 ఎస్. సూర్యనారాయణ: క్లారినెట్, 7.45 సంగీత శిక్షణ, (జూనియర్లకు), 8-00 అం-వా. 8-15 హిం-వా, 8-30 దక్షాడ పాండురంగరాజు 9.00 ప్రసార సమాప్తి,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1.00 వనితావాణి శ్రీమతి కార్యక్రమము, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-45 పురాణ కాలక్షేపం: భాగవతమునుండి, 6.00 అం-వా, 6-05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6 30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7-30 రేడియో వార్తా వాహిని. (హైదరాబాదు నుండి రిలే), 7-45 చిత్రతరంగిణి, 8-00 ఉభయ కుశలోపరి, 8-15 పంచాయతీ రాజ్యము. ప్రజాస్వామ్యము ప్రసంగము. 8-20 విరామ సంగీతం, 8-30 ఢిల్లీ నుండిరిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-30 విధివణ శరదాగతి. హరికథ, లంకా వెంకట సుబ్బయ్య గుప్త, 10-30 అం-వా, 10-35 అవగణమన ప్రసారసమాప్తి.



అనంత అంతరిక్షంలో సూదులకోసం వెతికే వేళాలం హెబ్బాక్ వేధశాలలో పలి దృశ్యం. కుడి తి వైపున, ఒక ఎలక్ట్రాన్ పెట్టెను ఏర్పాటు చేస్తున్న దృశ్యం.

# విజ్ఞానరంగం

## దీర్ఘాయుర్దాయ రహస్యం ఏమిటి?

ఎక్కువ కాలం జీవించాలి, యౌవన వంతులుగా వుండాలి అనేది యుగయుగాలుగా మానవ జాతి కంటున్నకల. చాలా దేశాలలోని శాస్త్రజ్ఞుల పరిశోధనల ఫలితంగా ఆకల నేడు నిజమవుతోంది. వృద్ధాప్య పరిశీలన అనే కొత్త శాస్త్రం నిజయవంతంగా అభివృద్ధి చెందింది. ఏ ఇతర దేశంలోకంటే కూడ, సోవియట్ యూనియనులో శతాధిక వృద్ధుల సంఖ్య ఎక్కువ. సోవియట్ యూనియన్‌లో నేడు 21,700 మందికంటే ఎక్కువ శతాధిక వృద్ధులున్నారు.

వారంతా వివిధ వాతావరణ మండలాలలోనూ, నగరాలలోనూ, గ్రామాలలోనూ, పర్వత ప్రాంతాలలోనూ యింకా చురుకుగా పనులు చేసుకుంటూనే జీవిస్తున్నారు. అలాంటి వారు ఎక్కువగా యూరల్స్‌లోనూ, యకూతియాలోనూ, సైబీరియాలోనూ, చుకోట్కాలోనూ, ఇతరశీతల ప్రాంతాలలోనూ వున్నారు. కాని వారిలో అధిక సంఖ్యాకులు కకేసస్‌లో వున్నారు, అజర్‌బైజాను, జార్జియా, ఆర్మీనియాలలో నూరు సంవత్సరాలు, అంతకుపైబడి వయస్సుగల వారు 5,800 మంది వున్నారు, ఆ రిపబ్లిక్‌లలో కొన్ని మండలాలలో వారు జనాభాలో 12-14 శాతం వరకూ కూడా వున్నారు. బిటను, ఫ్రాన్సు, జపాను మొదలైన దేశాలతో పోల్చిచూస్తే యీ శాతం చాలా తక్కువ.

నూరు సంవత్సరాలకు పైబడిన వారిసంఖ్య ఎక్కువగా వుండగనుక ట్రాన్సుకకేషియన్ రిపబ్లిక్‌లలో దీర్ఘాయుర్దాయాన్ని గురించిన శాస్త్ర పరిశోధనను అభివృద్ధి చేయడం ప్రత్యేకించి ముఖ్యం.

వృద్ధాప్యాన్ని గురించి 400లకు పైగా సిద్ధాంతాలున్నాయి. ఆసిద్ధాంతాల ప్రతిపాదకులందరూ కూడ, వృద్ధాప్యం ఎందుకు వస్తుంది. దాని బీజ ఏమిటి అనే విషయాలను వివరించడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ యీ సిద్ధాంతాలు ఏవీకూడ మానవ శరీరంలో జరిగే వృద్ధాప్య క్రమవిధానాన్ని వివరించలేకపోయాయి.

ప్రఖ్యాత రష్యను శాస్త్రజ్ఞులైన ఎకడమిషియను పావ్‌లోవ్ దానిని సరిగా వివరించారు. ఈ క్రమ విధానంలో నాడీమండలం ముఖ్యముగా మెదడు పైపొర ప్రధానమైన పాత్రను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వృద్ధాప్యక్రమ విధానంలోని విషయను వివరంగా తెలుసుకొనే శాస్త్రజ్ఞులు శరీరంలోని జీవకణాలను గురించి, అణువులను గురించి వాటి భాగాలను గురించి విరివిగా పరిశోధనలు జరుపుతున్నారు.

మానవుడు వృద్ధుడవుతున్నకొద్దీ అతని శరీరంలోని శక్తులు బలహీనపడిపోతాయని. శరీరం కొన్ని పనులుచేయజాలకపోతుందని అందరికీ తెలిసిన విషయమే. వృద్ధులు తరచుగా కొన్ని వ్యాధులతో బాధపడతారు కాని అదే సమయంలో శరీరంలో అనేక కొత్త సర్దుబాటు జరుగుతాయి. వాటి మూలముగా శరీరం మళ్ళీ కొంత బలపడుతుంది. శరీరంలోని ప్రధాన వ్యాపార క్రియాలలోని యీ బలనన్నిటిని గురించి పరిశోధించడం, ముసలిదై పోతూన్న శరీరంమీద వాటిని ఫలప్రదంగా ఉపయోగించడం అనేది విజ్ఞానశాస్త్రం చేయవలసిన పని.

జార్జియాలో వృద్ధుల పరిస్థితిని గురించి జరిపిన పరిశోధనలు అనేక ముఖ్యమైన విషయాలను తెలుసుకోడానికి లోడ్పడ్డాయి. పరిశీలనలు అనేక ఉదాహరణలు తెలిపే మొదటి విషయమేమంటే, బద్ధకస్తులెవరూ కూడా దీర్ఘాయుష్మంతులు కారు. ఏదో ఒకపనిచేస్తూ వుండట మనేది శరీరానికి చాలా అవసరం. ఎక్కువకాలం జీవించడానికి ఆది ముఖ్యమైన విషయం.

మనిషిలో ఏ ప్రత్యేకతలైనా వుండనీయండి. కాని, అతడెలా పని చేస్తాడు అనేదే అత్యంత ముఖ్యమైన విషయం. ఇష్టమైన పని అత్యంత ఉత్సాహాన్నిస్తుంది. ఉదాహరణకు: సోవియట్ యూనియను లోనికెల్లా వృద్ధు, 160 సంవత్సరాల వయస్సుగలవాడు అయిన మిరాలి ముస్లిమోవ్‌నే తీసుకుందాం. అయన తన జీవితకాలమంతా కూడా ఉద్యోగం లేచింది మొదలు తోటలో తనకుచేతనైనవని ఏదో ఒకటి చేస్తూనే వుంటారు. అంతకాలం జీవించగలగడానికి తోడ్పడిన అంశం ఏమిటని అడిగితే, "నేను రోజూ చేసేపనే" అని ఆయన సమాధానం చెప్పారు.

జార్జియా రాష్ట్ర జనాభాలో 80 ఏళ్ళకుపైబడిన వయస్సుగల వారిలో నూటికి 80 మంది పండ్ల తోటలలోనూ, పెరటితోటలలోనూ నిత్యం పనిచేస్తూనే వుంటారు, లేదా సకుటుంబాలను మేపుతూ వుంటారు. వేటాడుతారు. గుర్రపుస్వారీ చేస్తారు. ఆసక్తిదాయకమైన మరో విషయం ఏమంటే దాదాపు వారందరూ కూడ వివాహితులే.

ఈవృద్ధులలో అత్యధిక సంఖ్యాకులు ఎప్పుడూ జబ్బుపడలేదు. వారి శరీరాలలోని నాడీమండలాలు చక్కగా పనిచేస్తున్నాయి. వారందరికీ మంచిజ్ఞాపకశక్తివుంది.

వారిలో చాలా మంది మిశ్రమాహారం తీసుకుంటారు. రోజుకి మూడు నాలుగుసార్లు భోంచేస్తారు. ఎప్పుడుకూడ మితిమీరి తినరు. వారి ఆహారంలో ఎక్కువ కూరగాయలు, పండ్లు, తేనె వుంటాయి. వారిలో చాలా మంది ధూమపానం చేయరు. మద్యం సేవించరు. సహజమైన ద్రాక్షసారాయి మాత్రంతీసుకుంటారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటారు. పరిశుభ్రమయిన గాలివుండే ప్రదేశంలో ఎక్కువసేపు గడుపుతారు. ఎక్కువగా నడుస్తారు. వారి జీవితాలలోని వివిధ అంశాలనన్నిటిని పరిశీలించితే ఆ విధంగా చేయడం మూలముగా మనలో ప్రతివారూ కూడ ఎక్కువకాలం జీవించగలమని చెప్పవచ్చు.

## చంద్రమండలం భూమి నుంచి విడిపోయిన ఖండం కాదు

చంద్రునిగూర్చిన డా॥ హోప్నర్ శాస్త్రజోస్యం

చంద్రుడిని గురించి జర్మను జగోళ శాస్త్రవేత్త ఆచార్య హోఫ్నరు సిద్ధాంతీకరించిన శాస్త్ర "జోస్యం", అమెరికను,సోవియట్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలమైంది చంద్రమండల ఉపరితలాన్ని గురించి ఆయన ఇదివరలో వెల్లడించిన వివరాల్ని, ఇటీవలి సోవియట్ ల్యూనా ఋజువుచేసింది. చంద్రి మండలం, భూమినుంచి విడిపోయిన ఖండంకాదని, చంద్రునిలో పొడి కోటి ఉందని ఆయన వాదిస్తున్నారు.

చంద్రుడి పేరుచెప్పగానే మనం ముందు తలచుకోవాల్సింది పశ్చిమ జర్మనీ జగోళ శాస్త్రవేత్త డాక్టరు హాన్సు హోఫ్నరు. సోవియట్ రష్యా, అమెరికాలు చంద్రునిపై ఎన్నెన్ని ప్రయోగాలుచేస్తున్నా, ఎన్నెన్ని విశేషాలను వెల్లడిస్తున్నా చంద్రుణ్ణిగూర్చి శాస్త్రసిద్ధాంతాల ద్వారా జోస్యంచెప్పి, ఋజువుచేసిన ఖ్యాతి డా॥హోఫ్నర్‌దేమరి. ఐరోపా ఖండంలో చంద్రమండల నిపుణుడుగా ప్రసిద్ధికెక్కిన ఆయన, ఇదివరలో చంద్రుడిని గూర్చి చెప్పిన ఎన్నెన్నో సిద్ధాంతాలను,అమెరికను అంతరిక్ష నౌకలు, రష్యను ల్యూనాలు సత్యమని ఋజువు చేశాయి.

ల్యూనా 9 భూమికి చంద్రుని ఛాయాచిత్రాల్ని ప్రసారంచేయకముందే, చంద్రమండల ఉపరితలాన్ని గూర్చి ఆచార్య హోఫ్నరు ఎన్నో వివరాల్ని వెల్లడించాడు. చంద్రుని ఉపరితలం మందంగా, సున్నితమైన ధూళితో కప్పబడి వుందనే అమెరికను రష్యను శాస్త్రజ్ఞులవాదం సరికాదని, వ్యంజులా పోరస్‌గాఉలదని, అయితే దృఢత్వ మెక్కువని అనే డా॥ హోఫ్నరు వాదాన్ని, ల్యూనా 9 ప్రసారం చేసిన ఛాయాచిత్రాలు,వివరాలు, బలపర్చాయి.

చంద్రుడ్ని గూర్చి ఆచార్య హోఫ్నరు ఇటీవల వెలువర్చిన అభిప్రాయాల్ని మనం శ్రద్ధతో గమనించటం అవసరం. లక్షలాది సంవత్సరాల క్రితం, సలసలకాగుతున్న భూమినుండి విడిపోయిన ఖండం చంద్రమండలమైందన్న వాదాన్ని ఖండిస్తూ, అనంతమైన విశ్వంలో ఏకాకిగా తిరుగాడుతుండే చంద్రగ్రహం అకస్మాత్తుగా భూ ఆయస్కాంత క్షేత్రంలో అడుగుబెట్టి, ఉపగ్రహంగా బందీ అయి, భూమి చుట్టూ తిరుగుతున్నదని డా॥ హోఫ్నరు సిద్ధాంతీకరించాడు, దీనికి నిదర్శనగా చంద్రుడి విశిష్ట సాంద్రతమన సెంటీమీటరుకు 3,34 గ్రాములని, భూమిది 5.5 4గ్రాములని. రెండిటికీ పొత్తులేదని ఆయన వాదిస్తున్నాడు. చంద్రుని ఉపరితలంపై కనిపించే అగ్నిగుండాలు, ఉద్భవత ఘనఉల్కా పాతాలవల్ల ఏర్పడ్డాయని ఆయన అంటాడు.

(చివరపేజీ చూడుడు)

## ఆచార్య వినోబాభావేకు "సాహిత్య వాచస్పతి" బిరుదప్రదానం

అలహాబాద్, మే 8

ఆచార్య వినోబా భావేకు, శ్రీ కాకాకాలేల్కర్‌కు హిందీ విశ్వవిద్యాలయం నిన్న సాహిత్య వాచస్పతి బిరుదుప్రదానం చేసింది. హిందీ సాహిత్య సమ్మేళన్ అధ్యక్షుడైన నడుస్తున్న ఈ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవానికి నిన్న వినోబా, కాకాకాలేల్కర్ హాజరుకాలేక పోయారు శ్రీ మొరార్జీ దేశాయి స్నాతకోపన్యాస మిన్నగా, సేఠ్ గోవింద దాస్ అధ్యక్షత వహించారు.

ప్రఖ్యాత హిందీ సాహిత్యవేత్తలు శ్రీయుతులు రామచంద్రవర్మ, హరిబాబు ఉపాధ్యాయ, పండిత ముకుటధర్ పాండేకు కూడా "సాహిత్య వాచస్పతి" గౌరవపట్టాలు ప్రదానం చేశారు.

## ప్రధానితో మహారాష్ట్ర నాయకుల చర్చలు

వాగపూరు, మే 8

మహారాష్ట్ర-మైసూరు సరిహద్దు సమస్యను చర్చించటకు మహారాష్ట్ర శాసనసభలోని అన్నిపార్టీల ప్రతినిధులు మంగళవారంనాడు ప్రధాని ఢిల్లీలో కలుసుకుంటారు.


నేడే చూడండి

ఎస్. ముఖర్జీస్:

"లీడర్"

(టెక్నికలర్, ఫిల్మాలయస్కోప్)

తా. దిలీప్‌కుమార్, మోతీలాల్, వైజయంతిమాల.

దర్శకత్వం: రామ్‌ముఖర్జీ సంగీతం: నౌషాద్

(దక్షిణ భారతంలో తెల్ల పెద్ద దైనతెర)

నటరాజ్

సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30

-ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

19 వ సంయుక్త వారం

శ్రవణపేయమైన పాటలు గల చిత్రం

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్ట్‌మన్‌కలర్)

తా. మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, పాలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్‌మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ-హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

మరియు రీగల్ లక్ష్మి

వరంగల్ గుల్బర్గా

శారదా గుల్బార్

వాంకిడి యం. కిసన్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

11వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య సంగీతం: ఘంటసాల

తా: యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్‌బాబు.

సాగర్ అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

5వ వారం

లక్ష్మీటాకీస్-(వరంగల్)

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

అంజలి

జవహర్ ఎంపోరియం సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు సా॥ 10.30 గం॥

ప్రతిజ్ఞ

తా: శాంతాకుమారి, సంధ్యారాణి, రాజబాబు, రమణారెడ్డి, గమ్మడి.

రేట్లు: 60 పై. యు 1/-. రు. 1-40 మరియు 1-80.

10వ సంయుక్త వారం

కొత్త పద్ధతిలో ప్రణయసన్నివేశాల చిత్రీకరించిన చిత్రం

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా. వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అశోక్, ముంతాజ్, జాగిర్దార్, డేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్

(పర్‌కండిషన్డ్), హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటవేళలలో అడ్వాన్సుగా టిక్కెట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ విజయ

నిజామాబాద్ హన్మకొండ

రీగల్ - లాతూర్

తదుపరి మార్పు:

రీగల్ -వరంగల్

అశోక్ టేకాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

16 వ సంయుక్త వారం

అన్నపూర్ణాలం

ఆత్మగౌరవం

దీపక్ హైదరాబాద్

ఆటలు: 3-0 , 6-45, 9-30

మరియు రోజ్ -కరీంనగర్

ప్రభాత్ - ఖమ్మం



శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు జాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పాధారణమైన మందులను తినుటకు వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దివిటి ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకోగలరు.

వరముల యొక్క బలహీనతకు మందులకలేవే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాకుచేయబడును. దీని వలన జీవితాన్తరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు గమనాలు ఉ. 9 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 8-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్‌రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.


## సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్ నెం. 75/5/1966/ క్యాటరింగ్/కాజీపేట/16

కాజీపేట స్టేషన్‌లో క్యాటరింగ్ శాఖకు 1-6-66 నుండి ప్రారంభించి 4 మాసముల కొరకు దిగువ అంశముల సరఫరాకై సెట్టుకు రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) సికింద్రాబాద్ కార్యాలయంనుండి నిర్ణీత ఫారంలోంది టెండర్లు పంపవలెను

| వరుస సంఖ్య | వివరము | కంట్రాక్టు అంచనా విలువ | ధరావతు పైకం డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | ముడి పదార్థములు (పప్పులు, మసాలా ద్రవ్యములు) | రు 27 000/- | రు. 270/- |

సీలుచేసిన సీసాలలో మూడు సెట్లలో నమునాలతోసహా సీల్డు కవరులో టెండర్లు 21-5-66 మధ్యాహ్నం 15-0 గం. వరకు స్వీకరించి అదేరోజు సా॥ 15-15 గంటలకు తెరువబడును. టెండర్ ఫారములు 20-5-66 వరకు అన్ని పనిరోజులలో మధ్యాహ్నం 14-0 గం. వరకు యివ్వబడును మరియు ధరావతు పైకం 20-5-66 మధ్యాహ్నం 15.0 గంటలవరకు సికింద్రాబాద్ డివిజనల్ పేమాస్టర్‌కు చెల్లించవలెను.

## ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి తెల్యజేయడమేమనగా నాకు ఇయింటు శ్రీ యాద భూమయ్య కొడుకు రాములు లింగపూర్ గ్రామనివాసి తాలూకా కామారెడ్డిగారి అనుజ్ఞ ప్రకారము ఈ పోటీను ప్రకటించబడుచున్నది.

కామారెడ్డిలో గంజివద్ద నివాసియగు శ్రీ కె. ఏ నారాయణనుండి కామారెడ్డి వాస్తవ్యులు ఎలాంటి బాలాగౌడ్ కొమారుడు సర్వాగౌడ్ గానిన 8 ఎకరముల 18 గుంటల భూమి అందులోగల లేస్ మెంట్ తోసహా నిమ్నుటకు ఒప్పుకొని నాకు యింట్ కొనుటకు అంగీకరించిన భూమికి హద్దులు:

ఉత్తరము: వల్లిక్‌రోడ్.
దక్షిణము: పంచాయత్ కమిటీ భూమి.
తూర్పు : సానిలోయిని బాల్ రాజయ్య తదితరుల భూమి.
పడమర : గంజి ఖాళీ స్థలము.

15-12-1964 తేదీగల విక్రయ ఒడంబడిక ప్రకారము ఎర్నెస్టు పైకము చెల్లించినాడు. సదరు అగ్రిమెంటు ప్రకారము నాకు యింటు తనకు సంబంధించిన అన్ని షరతులు నెరవేర్చుటకు సిద్ధముగా ఉన్నాడు. కాని విక్రయదారు శ్రీ ఎలాంటి సర్వాగౌడ్ తనకు సంబంధించిన షరతులను సందిగ్ధార్థపు మాటలచేత తప్పించుకొనుచున్నాడు. ఇకను సదరు భూమిలో కొంతభాగము యితరులకు అమ్ముటకు ప్రయత్నించుచున్నాడు. ఇతను 1-5-1966 తేదీన వేలము పెట్టినాడు. ఈ వేలములో కొంతమంది కామారెడ్డి ప్రజలు పాల్గొనారు.

15-12-1964 తేదీ అగ్రిమెంటు ప్రకారం శ్రీ సర్వాగౌడ్ మిగతా పైకము తీసుకొని సదరు భూమిని నాకు యింటుకు విక్రయించవలసియున్నది. అందువల్ల ఇకను సదరు భూమి మొత్తముగాని లేక అందులో కొంతభాగం గాని యితరులకు విక్రయించుటకు అర్హుడుకాడు ఇట్టి విక్రయమువల్ల కొనుగోలుదార్లు సదరు భూమిమీద యెట్టి హక్కుగాని, స్వాధీనముగాని పొందలేరు.

గనక సదరు భూమిని శ్రీ ఎలాంటి సర్వాగౌడ్‌నుండి ఎవరూ కొనగూడదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. లేనియెడల విక్రయదారు కొనుగోలుదార్లు భూమిని పోగొట్టుకొన్న వారగుదురు మరియు వారిమీద వ్యాయత్యట్టము ప్రకారం చర్య తీసికొని అందుకైన ఖర్చులు వారినుండి వసూలు చేయబడును.

ఇట్లు

సం. కె. రామస్వామి

అడ్వొకేట్

## చంద్రమండలం

(శేష పేజీ తరువాయి)

అయితే ఈ అగ్నిగుండాలు రాతన అగ్నిపర్వతాల చివాళ్ళనే, సోవియట్ శాస్త్రజ్ఞుల, ఆచార్యుల సిద్ధాంతాన్ని ఆధారంగా నుకున్నట్లయితే భూమినుండి విడిపోయిన ఖండమే చంద్రమండలముందనే వాదాన్ని బలపరుస్తున్నది. నికి యుగయుగాల పూర్వం, భూమి తన అక్షంపై తనచుట్టు తివేగంగా తిరుగుతుండేదనీ, ఒక చుట్టు తిరగటానికి 8 గంటలు పట్టేదనే జర్మను శాస్త్రవేత్త ఆచార్య గెర్ట్లన్ కోరను సిద్ధాంతం నమ్మిక కలిగిస్తున్నది. భూమి తన అక్షంపై అతివేగంగా తిరగటంవలన భూమధ్యరేఖ ప్రాంతంలో అమితంగా ఉబ్బిపోవటం జరిగిందని, అలా ఉబ్బిపోవటంలో కొంత శూన్యంలోకి విసరివేయబడి దే చంద్రమండలముగా ఏర్పడిందని ఈ సిద్ధాంతం వాదిస్తున్నది.

ఈ సిద్ధాంతానికి జీవంపోస్తున్నారా అన్నట్లు జాన్, హాంబర్గుకు చెందిన భూ, భౌతిక శాస్త్రజ్ఞులు, పసిఫిక్ సముద్ర ప్రాంతంలో భూమి ఉపరితలంపైన వుండలసిన "సియల్" పొర కనిపించటంలేదని, ఈ పొరే విడిపోయిన గమని, అదే చంద్రమండలముగా ర్పడిందని అనటానికి రెండిటి పిష్టసాంద్రత ఒక్కటేనే అంశం డ్పడుతుంటుందన్నారు.

కొన్ని వందవత్సరాల క్రితం చంద్రమండలంపై ఏర్పడిన ఎరటి మచ్చలు మేల్కొన్న అగ్నిపర్వతాలని, చంద్రుడేగాక భూమి చుట్టు తిరుగుతున్న ప్రకృతి సహజమైన కొన్ని ఉపగ్రహాలు, భూమి నుండి విడిపోయిన ఖండాల నుంచి చంద్రమండలం ఏర్పడగా మిగిలిన పదార్థంనుంచి ఏర్పడినవని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఈ వాదంతోనేగాదు, చంద్రమండలంపై ప్రాణికోటిలేదన్న వాదాన్ని గూడా డా॥ వోఫ్నరు సంగీకరించటంలేదు. అప్రిశాలో ప్రస్తుతం ఆరిశోధనలుచేస్తున్న ఆయన చంద్రమండలంలో జీవకోటి ఉందనే వాదిస్తున్నారు.

### మానవుడు అంతరిక్షం

అంతరిక్షంలో జరుగుతున్న పరిశోధనలను తెలిపేందుకుగాను, అంతరిక్షాన్ని యథాతథంగా (నమూనా) పొందువరుస్తూ కోలన్ నగరంలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు, అంతరిక్షవౌకలు, వివిధ దేశాలు జరుపుతున్న అంతరిక్ష ప్రయోగాలు. 1672 లో ఐసాక్ న్యూటను స్వహస్తాలతో తయారు చేసిన మిర్రర్ టెలిస్కోప్ నుంచి, భవిష్యత్తులో అంతరిక్ష యాత్రికుల సౌకర్యార్థం ఏర్పరచనున్న రోదసీ విశ్రాంతి కేంద్రాలతో సహా సమూనాలద్వారా, బొమ్మలద్వారా, ప్రేక్షకులు తెలుసుకునే ఏర్పాటు చేయబడింది. అంతరిక్షంపై పరిశోధనలు చేస్తున్న ప్రతిదేశం ఈ ప్రదర్శనలో ప్రాతినిధ్యం వహించింది. ఉపగ్రహాల చావిడి ఈ ప్రదర్శనకు విశేషం.

### కంప్యూటర్ల సహాయంతో

గ్లింగు, డ్రిల్లింగు పనులు మానవహస్తాలతో నిమిత్తం లేకుండా, కంప్యూటర్లసహాయంతో కావలసిన పరికరాలని ఎన్నుకొని అమర్చుకుంటూ, మార్చుకుంటూ యంత్రాలు తమంతట తాము చేసిన మిల్లింగ్, డ్రిల్లింగ్ పనులు చేసుకుపోయేట్లుచేయటంలో పశ్చిమ జర్మనీ శాస్త్రవేత్తలు కృతకృత్యులయ్యారు. దీనికిగాను వారు ప్రత్యేకమైన "ఆటోస్పాట్" అనే కంప్యూటరు భాషను అభివృద్ధి పరచారు. నీటి ఫిరంగులతో వరదల నుండి రక్షణ

వరదల కారణాన నదులుపొంగి నగరాన్ని ముంచకుండా హాంబర్గులో మూడు రాశాని నీటిఫిరంగులను ఏర్పాటు చేశారు. నదులనీటి మట్టం హెచ్చరిక సూచనను మించినప్పుడు ఈ నీటిఫిరంగులు పని కునక్కిమిచి, అతివేగంతో నదీజలాన్ని సముద్రంలోకిగాని, తక్కువ నీటి మట్టమున్న మరో నదిలోకిగాని తోడివేస్తాయి. 20 లక్షల జనాభాగల హాంబర్గు నగరం సముద్ర తీరానికి 120 కిలో మీటర్ల దూరంలోఉన్నా హాంబర్గు నగరానికి వరదలు, ఉప్పెనల బాధ తప్పని కారణంగా ఈ రాశాని నీటిఫిరంగులద్వారా రక్షణ కల్పించుకోవటం అవసరమైంది.

రాశాని కేన్ "మాగ్నస్ 8"

మునిగిపోయిన వౌకలను పైకి తీసేందుకుగాను పశ్చిమ జర్మనీ

లాటిన్ అమెరికాపై ఉత్తరఅమెరికా, ఆధిపత్యంకోసం చేస్తున్న ప్రయత్నాలను "పెంటగన్ కలలు" అని వ్యంగ్యంగా చిత్రిస్తున్న కార్టూన్.

## శ్రీ మాడపాటి వారికి పౌర సన్మానం

నగర మేయరుచే సన్మానపత్రి సమర్పణ

హైదరాబాదు, మే 8

బారిస్టరు మైదానంలో శ్రీ మాడపాటి హనుమంతరావుకు పౌర సన్మానం జరిగింది.

వీరు ఆరు సంవత్సరాల శాసన రాష్ట్రశాసనమండలి అధ్యక్షులుగాను, మూడుసంవత్సరాలపాటు నగరపాలక సంస్థ వైస్ఛైర్మన్‌గాను పని చేశారు.

సన్మాన పత్రాన్ని నగర మేయరు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి సమర్పించారు.

శ్రీ మాడపాటివారి యెడల గౌరవాన్ని వ్యక్తంచేసే ఉద్దేశంతో వారి ఇల్లుఉన్న వీధికి శ్రీ మాడపాటి హనుమంతరావు రోడ్ అని నామకరణం చేస్తున్నామని చెప్పారు.

## శ్రీ అశోకమెహతా తిరిగి రాక

న్యూఢిల్లీ, మే 8

అమెరికా-కెనడాలలో మూడు వారాలపాటు పర్యటించిన తర్వాత నేటిఉదయం భారత ప్రణాళికా సంఘం శ్రీ అశోకమెహతా స్వదేశానికి తిరిగివచ్చారు. భారత వాల్గో ప్రణాళికకై అమెరికా సహాయంపట్ల చర్చలకై ఆయన ఈ పర్యటనజరిపారు.

లండన్, మాస్కోలలో కూడా పర్యటించి మాస్తం అగి ఢిల్లీకి చేరుకొన్నారు.

వచ్చేవారంలో ఆయన సోవియట్ యూనియన్‌కు బయలుదేరివెళ్ళి మన వాళ్లో ప్రణాళికకు సోవియట్ సహాయంగురించి చర్చించగలరు.

అమెరికాలో జరిపిన చర్చలపై శ్రీ మెహతా మంగళవారం లేక బుధవారంనాడు పార్లమెంటులో ప్రకటన చేయనున్నారు

## విదర్భ ప్రాంతములో మంచినీటికి కటకట

నాగపూర్, మే 8

రాష్ట్రములో పలు జిల్లాలలో నీటి కరువు విశృంఖలమై తాండవమాడుతున్నది భూమి బీటలు బిచ్చి, గొడుమంటున్నా పట్టించుకునే నాధులు లేకపోయారు రాష్ట్ర శాసన సభలోని తమ ప్రతినిధులు త్వరలోనే సాధారణ యెన్నికలు జరుగనున్నాయన్న విషయం మరచారా అని ఓటర్లు చింతిస్తున్నారు. తమ కష్టసుఖాలు విచారించటానికి, తమ సమస్యలను పరిష్కరించటానికి ఎంతో సమ్మకముతో యెన్నుకున్న ప్రతినిధులు తమను జ్ఞాపకంచేయకపోవటం ప్రజలలో కరవుకాలయిన కాలాలు ఉద్భవించటానికి కారణమవుతున్నది నిజమంతేగదా!

విదర్భప్రాంతం నీటికి మరీ కటకటలాడిపోతున్నది మాటలు యెండిపోవటం కారణంగా ప్రజల అగచాట్లుచెప్పనలవి గాకుండా ఉందని వివిధ జిల్లాల ముఖ్యకేంద్రాల నుంచి వార్తలు చేరుతున్నాయి. యెన్ని ఫిర్యాదులు చేసినా, యెంతగా మొరపెట్టుకున్నా నీటి కరువును తీర్చటానికి స్థానిక అధికారుల్లో శ్రద్ధ పాదుకోటం లేదని, వారెటువంటి ఘట్టి ప్రయత్నాలూ చేయటములేదని యోట్‌మల్ జిల్లా నుంచి చేరుతున్నవార్తలు మరింతకలవరాన్నే కలిగిస్తున్నాయి. ప్రజలు గ్రామాలను వదలి నీటి సౌకర్యాలు కల నగరాలకు తరలి వెళ్ళిపోతున్నారని తెలుస్తున్నది

ప్రస్తుతం విదర్భ దుర్భరమైన కష్టాలనే ఎదుర్కొంటున్నది కూడు విశాలితో, పోలాడటానికి సమరసన్నాహాలే చేస్తున్నామని, మంచినీటి సౌకర్యాలు కలిగిస్తామని ప్రభుత్వం అట్టహాసంగా ఏమేమో హామీలు చేసింది గాని ఇంతవరకూ నిలబెట్టుకోలేకపోయింది. అయితే ప్రభుత్వంతనను తాను ఋజువుచేసుకోటానికి ఇప్పటికీ అవకాశం వుంది. యెన్నికల్ని దృష్టిలో పెట్టుకోనయినా త్వరగా కార్యరంగంలోకి దూకి ప్రజల విశ్వాసాన్ని చూరగొనటం తన కర్తవ్యంగా భావించాలి.

(యు పి ఎస్)

## అంతర్జాతీయ విద్యార్థి వసతిగృహం

పోషకాహార పరిశోధనా గారంలో ప్రారంభం

హైదరాబాదు మే 8

పోషకాహార పరిశోధనా గారము ఆవరణలో అంతర్జాతీయ విద్యార్థి వసతి గృహానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రారంభోత్సవము జరిపారు

మూడు లక్షల రూపాయలతో నిర్మించిన ఈవసతి గృహములో 24 విద్యార్థులకు వసతి ఏర్పాటు ఉన్నది.

పోషకాహార శాస్త్రములో ఈపరిశోధనాగారము ఆగ్నేయ ఆసియా ప్రాంత కేంద్రముగా తయారైంది ప్రపంచ ఆరోగ్యసంస్థ సహకారంతో సీనియర్ మెడికల్ ఆఫీసర్లకు ఇచ్చట శిక్షణ ఇస్తున్నారు.

మంత్రికి ముందు పరిశోధనాగారపు డైరెక్టరు డా॥ గోపాలన్ ప్రసంగించారు. ఉపాధ్యాయులకూ వ్యవసాయ, పశువైద్య గృహ నిర్వహణ శాస్త్ర ఉపాధ్యాయులు తర్ఫీదుకు తగిన కోర్సులను ప్రవేశ పెడతామని డా॥ గోపాలన్ వివరించారు.

## ప్రత్యేక విదర్భ రాష్ట్రం కోసం ఆందోళన

రిఫరెండం జరపాలని ప్రధానికి విజ్ఞప్తి

నాగపూర్, మే 8

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ, ప్రత్యేక విదర్భరాష్ట్రనినాదంలాన్ని పుంజుకుంటున్నది! ఆందోళన నలుమూలలలో వ్యాపించింది. రిపబ్లికన్ పార్టీ సమర్థిస్తున్న ఈఉద్యమాన్ని బలపరుస్తూ కొన్ని ఇతర పార్టీలు ప్రకటనలు చేస్తున్నాయి.

కొన్ని జిల్లాలలోని కాంగ్రెస్ వాదులు ఈ ఉద్యమాన్ని హర్షంగా తిలకిస్తున్నారు విదర్భ ప్రత్యేక రాష్ట్రంకోసం "రిఫరెండం" జరిపి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని విన్న నాగ-విదర్భ ఆందోళన సమితి ప్రధానికి విజ్ఞప్తిచేసింది.

నాగపూర్ బార్ పట్ల నాగపూరు నివాసుల అభిప్రాయాలేమిటో ఇంతవరకూ తెలియటంలేదు అయితే ప్రత్యేక విదర్భరాష్ట్రనినాదంమాత్రం ప్రజల్ని ఎంతగానో ఆకర్షించటమే గాక వారి చేతల పరచ జరుగుతుంది కూడా.

తమ కష్టాల్ని సమస్యల్ని పరిష్కరించటానికి ప్రభుత్వం పూనుకోవటంలేదని, తమ మొరలను వినటంలేదని, తమను అలక్ష్యం చేస్తున్నదని విదర్భ ప్రాంత ప్రజలలో ప్రభుత్వంపట్ల అసంతృప్తి ప్రజలంటమే ఇందుకు కారణమని భావించబడుతున్నది.

(యు పి ఎస్)

## చేనేత పరిశ్రమపై ఎక్సయిజ్ సుంకాలు

శ్రీ కూచన రాజమిరు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 8

తెలంగాణ ఆర్థికమంత్రి శ్రీ కమలాపురం చౌధరిగారు యిటీవల చేనేత పరిశ్రమకు ఉపయోగపడే నూలుపై కొంత ఎక్సయిజ్ సుంకాన్ని మినహాయించమను గూర్చి తెలంగాణ ప్రాంతీయ చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కూచనరాజు మిరు హర్షం ప్రకటించారు

చేనేత పరిశ్రమకు ఉపయోగపడే కొన్నినంబర్లు 22..8నంబర్లు నూలుపై మాత్రమే పూర్తిగా మినహాయించి మిగతా 29 88 నంబర్లు నూలుపై కిలో గ్రాముకు 5 పైసలు పన్ను మాత్రము కేంద్రఆర్థికమంత్రి నిధించ నిశ్చయించడము హర్షించ వలసినదే కాని చేనేతపరిశ్రమకు నేడు ముఖ్యముగా ఉపయోగపడే నెంబర్లు 40, 60, 80,100 నంబర్ల సన్న రకం నూలుపై సుంకాన్ని యేమాత్రము సడలించక పోవడం. కేంద్ర ఆర్థిక మంత్రి విశాలదృష్టిని చేనేత పారిశ్రామికులపై ప్రదర్శించ పోయారనుటలో అతిశయోక్తిలేదు.

ఈ సన్నరకం నూలుపై ప్రభుత్వం మరికొన్ని హెచ్చించిన కారణముగా సుంకం హెచ్చించే కాక ధరలు కూడ హెచ్చుస్థాయిని అందాన్ని అంటుకున్నాయి. నూలుపై సీలింగు రేటు తొలగించిన తరువాత నూలు ధరలలో పెరుగుదల ఏర్పడింది. దీనికి తోడు వివిధ దశలలో విద్యుచ్ఛక్తి వాడకంపై విధించిన నిర్బంధాల ఫలితముగా ధరలు మరింత పెరిగాయి. ఆ కారణముగా చేనేత శ్రీపారిశ్రామికులను మరింత దుర్భరము చేయగలదన్నారు. కమత ప్రభుత్వ వారు సన్న రకం నూలుపైకూడ ఎక్సయిజ్ సుంకాన్ని యిటీవల పెంచినంత మాత్రమయినా మినహాయించాలని కోరుచున్నాను.

## ఉర్దూ కవయితల సహాయార్థం టర్నిస్టు ఏర్పాటు

నగరంలో జరిగిన ముషాయిరాలో వెల్లడి

హైదరాబాదు, మే 8

ఉర్దూ కవయితలకు, కవులకు ఆర్థిక సహాయం ద్వారా ఉర్దూ పుస్తకాలను ప్రచురించే నిమిత్తం గతరాత్రి ఇక్కడొక ట్రస్టును నెలకొల్పారు.

విరాళాలు, ముషాయిరాలకు అమ్మిన టిక్కెట్ల ద్వారా సేకరించిన ధనంతో ఈ ట్రస్టును ప్రారంభించారు. ఈ ట్రస్టు స్థానిక ఉర్దూదినపత్రిక సియాసత్ పత్రిక ఆధ్వర్యాన ఏర్పాటయింది

గతరాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన ముషాయిరా (కవి సమ్మేళనం) లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రముఖ ఉర్దూ కవులు, స్థానిక ఉర్దూ కవులు పాల్గొన్నారు.

ఈ ముషాయిరాకు ఆర్థిక మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. మాజీగవర్నర్ శ్రీ మెహిది నవాజ్‌జంగ్ ప్రారంభించారు. పోలీసుమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ట్రస్టులక్ష్యాలను వివరించారు.

ట్రస్టుకు ప్రథమంగా శ్రీ మెహిది నవాజ్‌జంగ్, సినిమా డైరెక్టరు శ్రీ వి.ఎల్. సంతోషి వెయ్యి రూపాయల చొప్పున విరాళం ఇచ్చారు.

## జనగామకు శ్రీ శంకరాచార్య రాక

(మా- వి-) జనగామ, మే 8

శృంగేరి శారదాపీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య ఈ పాయంత్రం జనగామకు విచ్చేశారు- వారివెంట వారిపీఠం విద్వాంసులు 200 మంది కూడా వున్నారు. జగద్గురువులకు జనగామ శివార్లలోనే 5 కేం మంది పాదగమిచ్చి గీతాభవనానికి తోడుకొని వచ్చారు.

పాతపీటు జిల్లాలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దివి వెంకట పరమేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన జనాకరంగ సభలో శ్రీ శంకరాచార్య మానవుల గుణశీలాదిశాలు జరగాలను కేవలాద్వైత పద్ధతిని గురించి ప్రబోధించారు.

జగద్గురువు రేపు సాయంత్రము బయలుదేరి యాదగిరిగుట్ట వెళ్తారు.

## పెంబర్తి వద్ద రోడ్డుప్రమాదం

జనగామకు 8 మైళ్ళ దూరంలో ఉన్న పెంబర్తి గేటువద్ద లారీ ఢీకొని ఒకవ్యక్తి మరణించాడు. లారీ పరారీ అయింది- పోలీసులు పంచనామా జరిపి లారీకొరకు గాలిస్తున్నారు.

ప్రఖ్యాత హైదరాబాదు చిత్రకారుడు సయీద్ పేనా సుప్రసిద్ధ ఉర్దూ కవి జిగర్ మొరాదాబాదీ తైలవర్ణ చిత్రాన్ని అక్కడే వేలంవేయగా 501 రూపాయలు వచ్చాయి.

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ సమర్పించు
విజయమాయేశ్వరి పిక్చర్స్ వారి

# నవరాత్రి

జ్ఞానమిచ్చు సుబ్బారావు మ్యూజిక్ రామానాథ్

బసంత్ హైదరాబాద్ — అలంకార్ నిజాం హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రామా—వరంగల్ — విక్టర్ పాలెస్—విజాగపట్నం — పవనగ

నేటి రాత్రి నేటి రాత్రి

విప్లవాత్మక చిత్రమని ప్రేక్షకులు పొగడుచున్నారు.

కే. ప్రొడక్షన్స్:

# "దిల్ దియా దర్ద్ లియా"

(ఈస్ట్‌మన్ కలర్)

నా: దిలీప్‌కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ, సజ్జన్, రాణి, ఎస్. పతీర్, సప్రు, దులారి, జానీవాకర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్ — సంగీతం: నౌషాద్ — పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్ — ఆషా హైదరాబాద్

మొదటి వారమంతా రోజు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30 — రోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

ప్యారడైజ్—నిజాం హైదరాబాద్

మొదటి వారమంతా రోజు 4 ఆటలు: 11-30, 2-00, 6-30, 9-30

మరియు నాజ్—పర్భని — రమేష్—నిజామాబాద్

—విజయ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ప్రతివారు పొగడుతున్న అత్యుత్తమ కౌటాడిన చిత్రం

మహాలక్ష్మి మూవీస్ వారి:

# భీమాంజనేయ యుద్ధం

(తెలుగు)

నా: శాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, దండమూడి రాజగోపాలరావు చలం, కె. ఈశ్వర్, ముక్కామల, విజయశ్రీ.

దర్శకత్వం: ఎస్. డి. లాల్ — సంగీతం: టి. వి. రాజు

కమల్—హైదరాబాద్ — మనోహర్—నిజాం హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-15, 9-30

మరియు శ్రీనివాస్—వరంగల్ — —మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం

తెలుగులో హాస్య ప్రధాన చిత్రాలు చాలా తక్కువ అందుచే అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం అందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య ప్రధాన సాంఘిక చిత్రం

శ్రీ పద్మనాభం సమర్పించు, నటించు

రేఖా మురళి ఆర్పు:

# పొట్టి ప్లీడరు

(తెలుగు)

నా: శోభనబాబు, గిరిజాంబిక, పద్మనాభం, బాబుశ్రీ, రమణారెడ్డి, కోటి శివరాం, కాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ నాగయ్య.

దర్శకత్వం: ఎ. హేమాంబరధరరావు — సంగీతం: ఎస్. పి. కోదండపాణి

ప్రభాత్—హైదరాబాద్ — రాజేశ్వర్—నిజాం హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

నేడే చూడండి నేడే చూడండి

4వ నంయుక్త వారం

(భారత ప్రభుత్వంచే అవార్డు సర్టిఫికెట్ పొందిన చిత్రం)

నవకేతన్ ఇంటర్నేషనల్స్:

# * గైడ *

(న్యూయార్క్‌లో ప్రొపెస్ కాండి ప్రింట్లు తయారు చేయబడినవి)

నిర్మాత: దేవానంద్ — దర్శకత్వం: విజయానంద్ — సంగీతం: ఎస్. డి. బర్మన్

నా: దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, విజయ్ ఆనంద్, జాగీర్ దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులరాణి.

ప్యాలెస్ (హైదరాబాద్) — అజంతా (నిజాం హైదరాబాద్)

రోజు 3 ఆటలు: 2-45, 6-0, 9-30.

రెండు థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

కాంప్లిమెంటరీలు లేవు

ప్రారంభమున తప్పక చూడండి!

మరియు లిబర్టీ—కాచిగూడ

శ్రీ కాళీ పిక్చర్స్ రిలీజ్

4వ వారం

ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రం

# ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(పదోజానులకు మాత్రమే)

(ఈస్ట్‌మన్‌కలర్, ఫాక్స్‌స్కోప్)

నా: ఫ్రెడిక్ స్టాఫర్డ్, మైలేన్ డెమాన్‌గెట్,

దర్శకత్వం: ఆంద్రే హునిబెలె

అశోక్—హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్

Edited printed and published by M. Narothama Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P)